## విస్తృత అవకాశాలుగల కోర్సు 'కామర్స్'




PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

## బెల్లంపల్లిలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 63 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 01 మార్చి 2026


- ప్రతి ఎన్నికల్లోనూ ప్రజలు అండగా ఉన్నారు
- పారిశ్రామికీకరణలో తెలంగాణ ఆదర్శం కావాలి
- ప్రతి ప్రభుత్వ ఆఫీస్‌కు సొంత భవనం ఉండాల్సిందే
- పాత పద్ధతి నుంచి..సాంకేతికంగా అప్‌డేట్ కావాల్సిందే
- ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలి
- నిర్ణీత సమయంలో ఫైళ్లు క్లియర్ చేయాల్సిందే
- 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారులతో చర్చ
- ఫ్యూచర్ సిటీపై దృష్టి పెట్టి పనిచేయండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సచివాలయంలో వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై సమావేశంలో అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మార్చి నుంచి జూన్ వరకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంఓ అధికారులు పాల్గొన్నారు. మార్చి 4 న జరిగే కలెక్టర్ల సమావేశంలో అందరి పని తీరుపైన మాట్లాడుతానని అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక పేరు తో 99 రోజుల కార్యాచరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం కోసం ప్రత్యేక లోగో తయారు చేస్తున్నాం..కేంద్రం ఏర్పాటు చేసిన ఏ ఐ సమావేశం నిర్వహణ పైన కొన్ని విమర్శలు వచ్చాయి.. మిగతా2లో...

## వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో

# భారీ పేలుడు

### పేలుడు ఘటనలో 20మంది మృతి...పలువురికి గాయాలు

- సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన
- పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ
- 5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి
- రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు
- పేలుడు ఘటనపై చంద్రబాబు దిగ్భ్రాంతి
- సహాయక చర్యలపై అధికారులకు ఆదేశాం
- ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు 20లక్షల చొప్పున సాయం





**కాకినాడ,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 21కు చేరింది. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. మరో 9మంది తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు.అయితే, వేట్లపాలెంలో బాణసంచా ప్రమాద స్థలిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వాహనంలో వేట్లపాలెం చేరుకున్నారు. బాణసంచా పేలుడు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పేలుడు ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలుడు ఘటన తీరును అధికారులు సీఎంకి వివరించారు. ఈ ఘటనపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరపున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పేలుడులో ప్రాణాలు కోల్పోయిన మిగతా2లో...



## ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

- టీచర్ల జీతలు తగ్గించాలని సూచిస్తారా..?
- విద్యారంగ అభ్యున్నతికి ఒక్క సిఫార్స్ ఏదీ..?
- సిఎం రేవంత్ తీరుపై మండిపడ్డ బండి సంజయ్

**హైదరాబాద్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల సిఎం రేవంత్‌కు సమర్పించిన విద్యా కమిషన్ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. విద్యారంగ అభ్యున్నతి కోసం సిఫారసులేవని ప్రశ్నించారు. టీచర్ల జీతాలను తగ్గించాలని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యావేత్తలు లేని విద్యా కమిషన్ ఇదని విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని మిగతా2లో...

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

- 40మంది మృతి చెందినట్లు సమాచారం
- చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. మిగతా2లో...

## దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

- ప్రారంభించిన ప్రధాని మోదీ



**రాజస్థాన్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇవాళ దేశవ్యాప్తంగా హ్యూమన్ పాపిలోమా వైరస్‌ని కట్టిడిచేసే వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభమై ంది. ప్రధాని నరేంద్రమోదీ శనివారం రాజస్థాన్ లోని అజ్మేర్‌లో నగరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తోపాటు, నివారించదగిన మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ కార్యక్రమంలో మిగతా2లో...

## కోకాపేటలో జలమండలికి

# 3.95 ఎకరాల భూమి

- గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు నిర్మాణాలు
- హరీష్ రావు వ్యాఖ్యలపై ప్రభుత్వ వివరణ




**హైదరాబాద్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కోకాపేట్ నియోపోలిస్‌లోని శారదా పీఠం భూముల వ్యవహారంలో ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు సంధించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. హరీశ్ రావు వ్యాఖ్యలపై మిగతా2లో...

## మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ

- వారి కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం
- 44మందికి 5 లక్షల చొప్పున సాయం అందచేత
- సచివాలయంలో బాధిత కటుఉంబాలకు నేరుగా చెక్కులు
- ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పిన సిఎం రేవంత్




## పామాయిల్ రైతులకు

# శుభవార్త

- టన్నుకు 21546-లకు చేరుకున్న గెలల ధర
- 15024 మంది రైతులకు రూ. 2 కోట్ల మేర అదనపు లబ్ది
- పామ్ సాగును లాభసాటిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఆయిల్ ఫెడ్ ఫ్యాక్టరీలలో ఆధునిక యంత్రాల ఏర్పాటు
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, రాష్ట్రంలో పంట మార్పిడి ఆవశ్యకత మరియు వంట నూనెలను డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని ఆయిల్ పామ్ సాగును రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న చేపట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మిగతా2లో...

# ప్రజలకు మేలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కానీ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అందరి దృష్టిని ఆకర్షించిందన్నారు. ప్రణాళికా బద్ధంగా జీహెచ్ ఎం సీ ని మూడు కార్పొరేషన్ లు గా విభజించాం..కోర్ అర్బన్ రీజియన్ లో చేపట్టాల్సిన కార్యాచరణ పైన అధికారులు దృష్టి పెట్టాలి..ఫ్యూర్ అర్బన్ రీజియన్ 10 వేల చదరపు కిలో మీటర్ల పరిధిలో విస్తరించి ఉంది..ఇక్కడ మాన్యుఫాక్చరింగ్ రంగం విస్తరించాలి. పారిశ్రామికీకరణ లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా ఉండాలని అంటూ.. దీనిపైన అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సేవా రంగంలో వస్తున్న పెను మార్పులు గమనంలోకి తీసుకోవాలి..శాఖలపైన ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలి.. శాఖలల్లో పనిచేస్తున్న ఉద్యోగులు,అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జాబితా సిద్ధం చేయాలి..ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండడానికి వీలు లేదు.. ప్రతి శాఖకు సొంత భవనం ఉండాలి..బడ్జెట్ ప్రతిపాదన లో వీటిని చేర్చాలి. కేంద్ర ప్రాయోజిత పథకాల పైన ప్రతి శాఖ దృష్టి పెట్టాలి..అధికారులు అప్రమత్తం గా ఉండాలి సర్వీస్ సెక్టార్ ను పూర్తి గా ప్రక్షాళన చేయాలి..ఆన్‌లైన్ విధానంలో అన్ని పనులు జరిగేలా చూడాలని సూచించారు. ఫైల్ విధానం ఉండాలి..నిర్ణీత సమయంలో ఫైల్ క్లియర్ కావాల్సిందే. వివిధ కంపెనీ లతో చేసుకున్న ఒప్పందాలు ,పెట్టుబడులు గ్రౌండ్ కావాలి..పాత కాలం సర్వర్ లను అప్డేట్ చేసుకోవాలి..సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి..ఇందులో సాంకేతికత ను వినియోగించు కోవాలి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందాలి. 30 వేల ఎకరాల్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ పైన దృష్టి పెట్టాలి..ఫ్యూచర్ సిటీ దేశ ఆర్థిక స్థితిని ని మార్చబోతోంది..మూసీ నది పరివాహక ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాం ..ఇక్కడ వచ్చే మార్పులను ప్రజలకు వివరించాలి.డిజిటల్ గవర్నెన్స్ పైన దృష్టి పెట్టాలి..నాణ్యమైన విద్య ను అందించడం పైన దృష్టి సారించాలి..వంద నియోజకవర్గాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభించుకోబోతున్నాం .. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తాం..ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సేవలు మెరుగుపడాలి..ప్రాంతాల వారీగా మెడికల్ డేటా తయారు చేయాలి.ప్రతి సెక్రటరీ తమ శాఖ లల్లో బెస్ట్ ప్రోగ్రామ్ ను డిజైన్ చేసుకోవాలి..మార్చి 6 నుంచి 99 రోజుల ప్రణాళిక జూన్ 12 వరకు జరగబోతుంది.జూన్ 2 వరకు ప్రతి ఆఫీస్ పరిశుభ్రంగా కావాల్సిందే. జూన్ 2 తెలంగాణ కు పండుగ..పండుగ ను అంతా ఘనంగా జరుపుకోవాలి.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రతి అధికారి పాల్గొనాలి..మినహాయింపు లు ఉండవు శాఖ ల మధ్య సమన్వయం ఉండాలి.ప్రతి ఎన్నికలో ప్రజలు నాకు కావాల్సిన బలాన్ని ఇచ్చారు.ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మనం ప్రజలకు మంచి చేయాల్సి ఉందని సిఎం రేవంత్ సూచించారు.

# రాష్ట్రంలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్

**కింగ్ కోఠి ఆస్పత్రిలో ప్రారంభించిన మంత్రి దామోదర**

**ఆడపిల్లలను క్యాన్సర్ బారినుంచి రక్షించే ప్రక్రియ**

**తల్లిదండ్రులు ఇందుకు ముందుకు రావాలన్న మంత్రి దామోదర**




**హైదరాబాద్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ప్రారంభించారు. వ్యాక్సిన్ వేయించుకున్న బాలికలకు మంత్రి వ్యాక్సినేషన్ సర్టిఫికెట్లను అందజేసారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొన సాగనున్నది. తొలి నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటళ్లు, ఏరియా హాస్పిటళ్లు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లలో అందుబాటులో వ్యాక్సినేషన్ ఉండను న్నది.. తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ అందుబాటులోకి రానున్నది. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడుతూ ఈ రోజు మనం ఆరోగ్య రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించుకున్నాం అన్నారు. ఆడబిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టుకున్నాం అన్నారు. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం వంటి అనేక కారణాల వల్ల దేశవ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది.దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10శాతం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవడానికి మన ప్రభుత్వం ఒక సమగ్ర క్యాన్సర్ పాలసీని రూపొందించింది. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్ కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. ప్రతి జిల్లాలో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేశాం.వ్యాధిని ముందే గుర్తించడానికి మొబైల్ స్క్రీనింగ్ యూనిట్స్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఆరోగ్య మహిళ క్లినిక్‌ల ద్వారా మహిళలకు విస్తృతంగా పరీక్షలు నిర్వహిస్తున్నాం. త్వరలోనే క్యాన్సర్‌ను నోటి÷బుల్ డిసీజ్‌గా ప్రకటించి, వ్యాధి నియంత్రణకు మరింత పకడ్బందీ చర్యలు తీసుకోబోతున్నాం.కేన్సర్ చికిత్సా రంగంలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ నోరి దత్తాత్రేయుడు గారిని సలహాదారుగా నియమించు కుని, ఆయన సలహాలు, సూచనలతో కేన్సర్ కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది.ఆ వైరస్‌ను అంతం చేయడానికే... ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా వ్యాక్సినేషన్ డ్రైవ్ మనం ప్రారంభించుకున్నాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలికలందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం.

# మదీనా బస్సు ప్రమాద మృతులకు అండ



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు సీఎం రేవంత్‌రెడ్డి పరిహారం పంపిణీ చేశారు. 44 మంది మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం పంపిణీ చేశారు. గాయపడిన వారికి రూ.3 లక్షల చొప్పున సాయం అందజేశారు. గతేడాది నవంబర్ 17న మక్కా యాత్రలో జరిగిన బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవదహనమైన విషయం తెలిసిందే. మక్కా నుంచి బయలుదేరిన బస్సు ముందు వెళ్తున్న డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమాదాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించదని.. కానీ బాధితుల కుటుంబాల పరిస్థితి చూసి సహాయం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ ప్రభుత్వం మీది.. ఎటువంటి ఆందోళన చెందాల్సిన పని లేదు.. మీకు అండగా ఉంటామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మదీనాలోప్రమాదఘటన తెలుసుకున్న వెంటనే మంత్రి అజహరుద్దీన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందాన్ని మదీనాకుపంపామని సీఎం గుర్తు చేశారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యులకుతక్షణమే పాస్‌పోర్టులు, వీసాలు ఇప్పించి మదీనాపంపించామన్నారు. అక్కడిభారత్ కాన్సులేట్, సౌదీ ప్రభుత్వంతో చర్చించి మృతిచెందిన వారి అంత్యక్రియలు జన్నతుల్బఖీలోచేయించామన్నారు. ఈ చెక్కులను ఇళ్లకు పంపించవచ్చని.. కానీ మీ అందరితోకలవాలని... మీకు అండగాఉంటామనే భరోసాకల్పించాలనే ఉద్దేశంతోనే సచివాలయానికి పిలిపించామని సీఎం అన్నారు. ముస్లిం సోదరులతో తనకున్న అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తాను కొడంగల్ ఎమ్మెల్యేగా ఎన్నికైన 2009సంవత్సరం నుంచి నియోజకవర్గంలోని అయిదు మండలాల నుంచి ఒకొక్కరి చొప్పున ఏటా అయిదుగురిని తన సొంత ఖర్చులతో హజ్ యాత్రకుపంపుతున్నానని సీఎం తెలిపారు. వారిని ఎంపిక చేసే బాధ్యత స్థానిక ముస్లిం మతపెద్దలకేఅప్పజెప్పానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ముఖ్యమంత్రి సలహాదారు వేంనరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్, హజ్కమిటీఛైర్మన్ ఖుస్రో పాషా, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ వైస్ ఛైర్మన్ఫహీంఖురేషి, రాష్ట్ర మైనార్టీ ÷నాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు.

# మీ ప్రభుత్వంపై తిరగబడండి

**మీకు అండగా మా సైనిక శక్తి ఉంటుంది**

**ఇరాన్ ప్రజలకు ట్రంప్ సందేశం**

**వాషింగ్టన్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై చేపట్టిన దాడులను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ధ్రువీకరించారు. ఎన్ని హెచ్చరికలు చేసినా అణుకేంద్రాల పునర్నిర్మాణం, క్షిపణులను అభివృద్ధి చేస్తుండటంతో ఇరాన్‌పై భారీ సైనిక చర్య చేపట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజలకు బహిరంగంగా తొలిసారి కీలక సందేశం ఇచ్చారు. దశాబ్దాలుగా అణచివేతకు గురవుతున్న ఇరాన్ ప్రజలకు ఇది విముక్తి కల్పించే సందర్భమని అన్నారు. 'ఇరాన్ ప్రజలకు విముక్తి కలిగించే సందర్భం వచ్చింది. తరతరాలకు మీకు లభించే ఏకైక గొప్ప అవకాశం ఇదే కావచ్చు. అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా నిలుస్తుంది. మేము పని పూర్తి చేసే సమయానికి మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోవాలి' అని ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ భద్రతా దళాలను ఉద్దేశించి మాట్లాడుతూ, తక్షణమే వారు ఆయుధాలు విడిచిపెట్టాలని, అలాచేస్తే వారికి రక్షణ కల్పిస్తామని, తిరగబడితే మరణం తప్పదని హెచ్చరించారు. ఈ చారిత్రక ఘట్టంలో ఇరాన్ ప్రజలకు అమెరికా పూర్తి సైనిక శక్తితో అండగా ఉంటుందన్నారు. గతంలో ఏ అమెరికా అధ్యక్షుడు ఈ తరహాలో స్పందించేందుకు ముందుకు రాలేదన్నారు. కాగా, 'అపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ శనివారంనాడు క్షిపణి దాడులు జరిగింది. ఈ దాడులలో రాజధాని నగరమైన టెహ్రాన్‌లో పలు ప్రాంతాలు దద్దరిల్లాయి. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరగడంతో కలకలం రేగింది. ఇరాన్ ప్రతిదాడికి దిగొచ్చంటూ ఇజ్రాయెల్ తన పౌరులను హెచ్చరించింది. ముందస్తుగా ఇరాన్, ఇజ్రాయెల్‌లు తమ గగనతలాలను మూసివేశాయి. మరోవైపు, ఇరాన్‌లోని భారతీయ పౌరులకు అక్కడి ఇండియన్ ఎంబసీ కీలక సూచనలు చేసింది. అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలు పెట్టుకోవద్దని, ఇళల్లోనే ఉండాలని సూచించింది. అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని కోరింది.




# వేట్లపాలెం బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన సీఎం చంద్రబాబు, బాధితులకు అవసరమైన అన్ని సహాయాలు అందిస్తామని మాటిచ్చారు. అలాగే మృతుల కుటుంబాల పిల్లల విద్య బాధ్యతను పూర్తిగా ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. వారి చదువు పూర్తయ్యే వరకు అవసరమైన అన్ని ఖర్చులనూ భరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు ఎంత ఖర్చయినా మెరుగైన వైద్యం అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిని అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. ఆర్డీవో, డీఎస్పీ, అగ్నిమాపక శాఖాధికారి, కార్మిక శాఖ అధికారులను సస్పెండ్ చేసినట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. బాధ్యతల నిర్వహణలో విఫలమైన వారిపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ ప్రమాదానికి కారణమైన బాణసంచా వ్యాపారులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. వారి ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్పష్టం చేశారు. గత ఏడాది కొమరపాలెంలో జరిగిన బాణసంచా పేలుడు ఘటన తర్వాత ప్రభుత్వం ఒక ప్రత్యేక పాలసీ రూపొందించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఆ పాలసీని పూర్తిగా అమలు చేసి భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కఠినంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం అందించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. బాధితుల పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు.సిఎం వెంట హోంమంత్రి అనిత, బిజెపి అధ్యక్షుడు పిఎన్‌వి మాధవ్ ఉన్నారు.

# దేశవ్యాప్తంగా హెచ్‌పివి వ్యాక్సినేషన్..

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా దేశమంతటా 14 సంవత్సరాల లోపు వయస్సున్న బాలికలకు 'గార్డాసిల్' అనే టీకాను ఉచితంగా ఇస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, స్కూళ్లలో ఈ టీకాలు వేస్తున్నారు. ఈ వ్యాక్సిన్ హెచ్‌పీవీ టైప్ 16, 18తోపాటు టైప్ 6, 11 రకాల నుంచి కూడా రక్షణ కల్పిస్తుందని కేంద్రం తెలిపింది.

# ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

(మొదటి పేజీ తరువాయి)

ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది. ఈ దాడి దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. ఖతార్ రాజధాని దోహాలో కూడా రెండు ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించినట్లు ఖతార్ రక్షణ శాఖ ధృవీకరించింది. ఇదిలా ఉండగా.. బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలపై ఇరాన్ అటాక్స్‌ను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది.

# ఆ రిపోర్టును చెత్తబుట్టలో వేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. అర్బన్ నక్సలైట్ ఆధ్వర్యంలో వేసిన కమిషన్‌కు విలువేముందని నిలదీశారు. విద్యాశాఖకు మంత్రి లేరనే విషయాన్ని కూడా గుర్తించని కమిషన్ ఎందుకని బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. చాక్ పీసులకు పైసల్లేక, స్కావెంజర్లు లేక స్కూళ్లు అల్లాడుతుంటే పరిష్కార మార్గాలు చూపరా..? అని ఫైర్ అయ్యారు. కనీస ఉత్తీర్ణత మార్కులను 35 నుంచి 45కు పెంచడం దుర్మార్గమని అన్నారు. పేద విద్యార్థులు స్కూల్ స్థాయిలోనే ఫెయిలై ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలతో, విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను తీసుకోకుండా రూపొందించిన ఏకపక్ష నివేదిక ఇదని ధ్వజమెత్తారు.ఉపాధ్యాయులను విద్యా కమిషన్ అవమానించిందని బండి సంజయ్ మండిపడ్డారు. స్థానిక పరిస్థితులను పట్టించుకోకుండా విదేశాల్లో తిరిగి నివేదిక ఇస్తే ఒరిగేదేముంది..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఉపాధ్యాయులారా...మీకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా కల్పించారు. ఇళ్ల కూల్చివేతలో రేవంత్‌రెడ్డికి గిన్నిస్ రికార్డు ఖాయమని ఎద్దేవా చేశారు. మావోయిస్టుల విషయంలో రేవంత్‌రెడ్డిది ద్వంద్వ వైఖరి అని ఆగ్రహించారు. అర్బన్ నక్సలైట్లను కమిటీల్లో వేస్తారని... లొంగిపోయిన మాజీలను ప్రోత్సహిస్తున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

# కోకాపేటలో జలమండలికి 3.95 ఎకరాల భూమి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం శనివారం క్లారిటీ ఇచ్చింది. నియోపోలిస్‌లో జలమండలికి అదనంగా 3.95 ఎకరాల భూమి కేటాయింపు చేసినట్లు వివరించింది. ఇప్పటికే ఉన్న 8.75 ఎకరాలు ఎంబీఆర్, ఈఎల్ఎస్ఆర్ ల నిర్మాణానికే సరిపోతాయని స్పష్టం చేసింది. ఓహెచ్‌టీ, సైట్ ఆఫీస్, మెయింటెనెన్స్ కోసం అదనపు భూమి అవసరమని జలమండలి ప్రభుత్వాన్ని అభ్యర్థించిందని గుర్తు చేసింది. 592 మీటర్ల ఎత్తులో భూభాగం - గ్రావిటీ ద్వారా నీటి సరఫరాకు అనుకూలమని ప్రభుత్వం స్పష్టం చేసింది. పంపింగ్ అవసరం లేకుండా నియోపోలిస్, కోకాపేట్ ప్రాంతాలకు నీటి సరఫరా జరుగుతుందని స్పష్టత ఇచ్చింది. బోజగుట్ట రిజర్వాయర్‌కు గోదావరి జలాల గ్రావిటీ సరఫరా చేస్తామని వివరించారు. తద్వారా ఓల్డ్ సిటీ, షేక్‌పేట్, రెడ్ హిల్స్, మెహిదీపట్నం ప్రాంతాలకు లాభం చేకూరుతుందని విశ్వాసం వ్యక్తం చేసింది.అంతేకాకుండా కరెంట్ ఛార్జీలు భారీగా ఆదా అవుతాయని ప్రభుత్వం వివరణ ఇచ్చింది. ఇక గోదావరి ఫేజ్- ప్రాజెక్ట్ ద్వారా అదనంగా 300 ఎంజిడి నీటి తరలింపు లక్ష్యంగా నిర్ణయించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# పామాయిల్ రైతులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేసారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటికి టన్నుకి ఆయిల్ పామ్ గెలల ధర రూ12534 /- ఉండగా ఈ నెల ఆయిల్ పామ్ గెలల ధర రూ21546/- పెరగడం తో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని మంత్రివర్యులు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ రైతులకు అధిక ధరలను అందించి ఆయిల్ పామ్ సాగును లాభ సాటిగా చేయటమే ప్రభుత్వ లక్ష్యం అని మంత్రి పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్ వారి ప్రోసెసింగ్ మిల్లులలో నూనె రికవరీ శాతం మరియు ముడి పామాయిల్ అమ్మకం ధరల ఆధారంగా ప్రతి నెల ఆయిల్ పామ్ గెలల ధర నిర్ణయించడం జరుగుతుంది. అయితే తెలంగాణ ఆయిల్ ఫెడ్ ద్వారా నడపబడుతున్న అప్పరావ్ పేట మరియు అశ్వరావుపేటలోని ఆయిల్ పామ్ కర్మాగారాలలో నూతన టెక్నాలజీతో కొత్త యంత్రాలు ఏర్పాటు చేయడం మరియు ఉన్న యంత్రాలను అధునికరించడం వల్ల ఆయిల్ పామ్ గెలల నుండి వచ్చే నూనె రికవరీ శాతం టన్నుకు 20.01 శాతముకు పెరగడం వల్ల టన్నుకు ఆయిల్ పామ్ గెలల ధర పెరుగుదలతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మంత్రివర్యులు తెలిపారు.

# తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

### నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకతపై కార్యక్రమం - గొడుగు యాదగిరి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఫిబ్రవరి 28,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సి ఐ ఎల్ కమలానగర్ లోని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో గొడుగు యాదగిరి రావు అధ్యక్షతన నేషనల్ సైన్స్ డే సందర్భంగా సైంటిఫిక్ టెంపర్ ఆవశ్యకతపై కార్యక్రమం నిర్వహించడం జరిగింది భారతరత్న సర్ సివి రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ ప్రపంచం గుర్తించిన రోజుగా ఫిబ్రవరి 28వ తేదీన నేషనల్ సైన్స్ డే గా దేశమంతా నిర్వహించుకోవడం జరుగుతుంది. సివి రామన్ గారి చిత్రపటానికి స్ఫూర్తి గ్రూపు నాయకురాలు అనురాధ, ప్రముఖ రచయిత బంగారు ఆచార్యులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు బంగారు ఆచార్యులు మాట్లాడుతూ సర్ సివి రామన్ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప శాస్త్రవేత్త అని అన్నారు 1930 లోని సైన్స్ రంగంలో నోబుల్ బహుమతిని సాధించారని చెప్పారు సివి రామన్ కు ఇంగ్లాండ్ ప్రభుత్వం సర్ బిరుదును అందజేశారు సోవిట్ యూనియన్ ఆయనకు లెనిన్ అవార్డును అందజేశారు భారతదేశం అత్యున్నతమైన భారతరత్న అవార్డును అందించారు అని అన్నారు ఆయన చేసిన కృషి ఫలితంగా ప్రపంచం ఎన్నో నూతన ఆవిష్కారాలకు దోహద పడిందని అన్నారు అనురాధ మాట్లాడుతూ సి వి రామన్ కాంతికిరణాలపై పరిశోధన చేయుట ఫలితంగా అటువైద్యరంగం నుండి అంతరిక్ష రంగాలు వరకు ఎన్నో ఉపయోగాలు ఏర్పడ్డాయని అని అన్నారు అయితే నేటి పాలకులు మూఢనమ్మకాలు వైపుకు తీసుకువెళ్లి ప్రశ్నించే తత్వాన్ని నీరు కారుస్తున్నారని చెప్పారు గుమ్మడి హరి ప్రసాద్, నవతెలంగాణ రవి, రుక్కయ్య, యాదగిరి రావు తదితరులు ప్రసంగించారు. అనంతరం శాస్త్రవేత్తలకు జేజేలు పలుకుతూ నినాదాలు చేశారు. స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి వివిధ విద్యాసంస్థల్లో నేషనల్ సైన్స్ డే ని నిర్వహిస్తున్నారు అని అధ్యక్షులు యాదగిరిరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసరావు, ఎన్ శ్రీనివాస్, గౌసియా, అనురాధ, లక్ష్మయ్య, రవి, రుక్కయ్య, ఉమామహేశ్వరరావు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ ప్రభుత్వ కళాశాల (ఆటానమస్), హనుమకొండలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహణ




**హనుమకొండ : ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ ప్రభుత్వ కళాశాల అటానమస్ హ నమకొండలో భౌతిక శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ఇతర సైన్స్ విభాగాలతో కలిసి ఈరోజు జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనముగా నిర్వహించారు దీనికి చైర్పర్సన్ గా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి శ్రీనివాస్ గారు కో చైర్పర్సన్ గా వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి రజినీలత గారు ఆర్గనైజింగ్ సెక్రటరీగా భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ వేణుగోపాల్ గారు వ్యవహరించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు విద్యార్థులను సైన్స్ లో ఆసక్తిని పెంచుకొని సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు చేయవలసిందిగా కోరారు వివిధ విభాగాలలో రామన్ ఫలితాన్ని ఎలా ఉపయోగిస్తారు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు 20 26 సంవత్సరానికి గాను జాతీయ సైన్స్ మండలి పిలుపును అనుసరించి సైన్స్ పరిశోధనలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని దేశ అభివృద్ధికి పాల్పడాలని వైస్ ప్రిన్సిపాల్ గారు పిలుపునిచ్చారు ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఐటి వరంగల్ భౌతికశాస్త్ర విభాగ ప్రొఫెసర్ పి అబ్దుల్ అజీమ్ గారు నానో స్ట్రక్చర్స్ నానో మెటీరియల్స్ ధర్మాలు సాంకేతిక ఉపయోగాలను గురించి వివరించారు ఈ దినోత్సవం గూర్చి కళాశాలలో వివిధ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు పోటీలను ఆర్గనైజింగ్ సెక్రటరీ గారు వివరించారు వివిధ పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు చివరకు వందన సమర్పణ తో సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో వివిధ సైన్స్ విభాగ అధిపతులు డాక్టర్ బి శ్రీనివాస్ డాక్టర్ దినేష్ డాక్టర్ ఈ కోమల డాక్టర్ జి కిషోర్ కుమార్ డాక్టర్ ఈ కొమురయ్య డాక్టర్ పి పల్లవి డాక్టర్ కే శ్రావణ కుమారి పి త్యాగయ్య పి హరిప్రసాద్ డాక్టర్ ఎస్ కిరణ్ ఇతర సైన్స్ ఫ్యాకల్టీ పాల్గొన్నారు.

# విస్తృత అవకాశాలుగల కోర్సు 'కామర్స్'





**హైదరాబాద్ ఫిబ్రవరి 28(పిసిడబ్ల్యూ న్యూస్):** నేటి పారిశ్రామిక ప్రపంచంలో సరళీకృత ఆర్థిక విధానాల ద్వారా 'కామర్స్' విస్తృత అవకాశాలు గల రంగంగా ప్రాధాన్యతను సంతరించుకుందని ఉస్మానియా యూనివర్సిటి కామర్స్ విభాగం డీన్ ప్రొఫెసర్, డాక్టర్ కె. క్రిష్ణ చైతన్య అన్నారు. నారాయణగూడ లోని జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శనివారం కామర్జియా పేరుతో నిర్వహించిన కామర్స్ ఫెస్ట్ -2026 ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆధునిక వాణిజ్య రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పుల గురించి విద్యార్థులు తయారు చేసి, ప్రదర్శించిన వివిధ నమూనాలు, ప్రాజెక్టులను తిలకించి, విద్యార్థులను ఆయా ప్రాజెక్టుల గురించి ప్రశ్నించి, పలు సూచనాలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు. కామర్స్ విద్యార్థులు తమ నైపుణ్యతను ప్రదర్శించి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆయన సూచించారు. నేటి ఆధునిక కాలంలో కామర్స్ కోర్సులకు మంచి గుర్తింపు ఉందని, విద్యార్థులు కష్టపడి చదివి, విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు కొదువ లేదు అని తెలిపారు.కళాశాల చైర్మన్ డాక్టర్ ఓ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తమ కాలేజీ నాణ్యమైన విద్యకు, విద్యార్థుల ప్రగతికి ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ప్రిన్సిపాల్ జోసెఫిన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరగతులకు హాజరు అయి రాబోయే పరీక్షల్లో మెరిట్ సాధించి, ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని సూచించారు. కళాశాల సెక్రటరీ శశికిరణ్ రెడ్డి మాట్లాడుతూ కాలేజీ లో విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన తరగతులకు తప్పకుండా హాజరు కావాలని, ఉద్యోగ నియామకాల కోసం చాలా బహుళ జాతీయ కంపెనీలు తమ కాలేజీకి రాబోతున్నాయని తెలిపారు.వైస్ ప్రిన్సిపల్ మధుసూదన్ ప్రసంగిస్తూ విద్యార్థులు వాణిజ్య రంగంలో వస్తున్న మార్పులను గమనించి, పరిశ్రమకు సంబంధించిన ఆధునిక అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భారత్ దర్శన్ పేరిట పలు రాష్ట్రాల సాంస్కృతిక, వాణిజ్య ప్రాముఖ్యతను తెలియ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియ చేస్తూ బి.కాం తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన పార్లమెంట్ సమావేశం ప్రదర్శన ఆహూతులను మంత్ర ముగ్ధులను హైచేసింది.ఈ కార్యక్రమంలో కళాశాల బిఏస్.సి ఇంచార్జి సంతోష్ రెడ్డి, అధ్యాపక బృందం, అడ్మిన్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

- మూఢనమ్మకాలపై శాస్త్రీయ దృక్పథమే ఆయుధమని వక్తల పిలుపు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పూలే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల కళాశాల ప్రాంగణంలో మహనీయుల విగ్రహాల వద్ద ఈ కార్యక్రమం జరిగింది.వేదిక అధ్యక్షుడు గొడిసెల శ్రీహరి మాట్లాడుతూ, ప్రపంచ దేశాలు శాస్త్ర సాంకేతిక రంగాల్లో దూసుకుపోతుంటే మన దేశంలో మాత్రం మూఢనమ్మకాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చదువు లేని వారికంటే చదువుకున్న వారిలోనే మూఢనమ్మకాలు పెరగడం విచారకరమన్నారు. విద్యాలయాల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే విధంగా బోధన ఉండాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ప్రశ్నించే స్వభావాన్ని పెంచాలని సూచించారు.మన నిత్యజీవితంలో అనుభవించే ప్రతి అంశం సైన్స్‌తో ముడిపడి ఉందని, సైన్స్ నేర్చుకోవడం కష్టంగా అనిపించినా దాని అనువర్తనాల వల్లే మన జీవితం సౌకర్యవంతమైందన్నారుఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్, కోశాధికారి డాక్టర్ శ్రీధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గొడిసెల సామి, ఉపాధ్యక్షుడు దుబాసి రవి, కార్యదర్శి గొడిసెల చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి ఉండ్రాల రవి, ప్రచార కార్యదర్శి జంజర్ల రవిరాజ్, అక్కు కృష్ణ, రసకొండ ప్రసాద్, రసకొండ మంజుల తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఏటూరునాగారంలో ఎమ్మార్వో నిర్లక్ష్యం.. ప్రభుత్వ భూముల ఆక్రమణ

### అక్రమ ఇసుక తరలింపు, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ట్రాక్టర్ ఓనర్లు







**ఏటూరునాగారం,ఫిబ్రవరి 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలో ఎమ్మార్వో నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా ఆక్రమణకు గురవుతున్నాయి. ఒకప్పుడు చెరువులు, ఖాళీ ప్రభుత్వ స్థలాలు ఉన్న ప్రాంతాలు నేడు అక్రమ షెడ్లతో నిండిపోయాయి. ఇసుక వేసి, సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేసి, ఇందిరమ్మ పథకం పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తూ ఈ నిర్మాణాలకు వినియోగిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇందిరమ్మ పేరుతో ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. అనుమతులు తీసుకున్నట్లు చూపిస్తూ ఇటుక , సిమెంట్ పోల్స్ తయారీ కేంద్రాలకు భారీగా ఇసుక తరలిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమ ఇసుక వ్యాపారం రోజు రోజుకూ పెరుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదిలా ఉండగా, కూలీలను ట్రాక్టర్లలో అధిక సంఖ్యలో తరలించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఒక్కో ట్రాక్టర్‌లో సుమారు 50 మందికిపైగా ప్రయాణిస్తుండటంతో ప్రజల ప్రాణాలకు తీవ్రమైన ప్రమాదం ఏర్పడుతోంది. గతంలో రొయ్యూరు సమీపంలోని గంటలగుంట ప్రాంతంలో గుత్త కోయల కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడి తీవ్ర ప్రమాదం జరిగిన సందర్భంలో సంఘటనలు ఇప్పటికీ ప్రజలను కలవరపెడుతున్నాయి. అనేక మంది ట్రాక్టర్ డ్రైవర్లు మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్నారని, లైసెన్స్ లేని డ్రైవర్లతో ట్రాక్టర్లు నడిపిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యేకంగా ఇసుక తరలించే ట్రాక్టర్ డ్రైవర్లు ఉదయం సమయాల్లో సాధారణంగా కనిపించినప్పటికీ, మధ్యాహ్నానికి మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల అవకాశాలు మరింత పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ప్రతి ట్రాక్టర్ డ్రైవర్‌కు తప్పనిసరిగా సరైన లైసెన్స్ ఉండాలని, లైసెన్స్ లేని వ్యక్తులను డ్రైవర్‌గా నియమించకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రతి ట్రాక్టర్ ఓనరు బాధ్యత వహించి లైసెన్స్ ఉన్న డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినట్లేనని హెచ్చరిస్తున్నారు.

# నడికూడ మద్యం సిండికేట్‌పై ప్రజల ఆగ్రహం..




**నడికూడ, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మద్యం షాప్ సిండికేట్ గా ఏర్పడి అధిక ధరలకు గ్రామాల్లో బెల్ట్ షాప్ లకు విక్రయాలు చేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శనివారం పి సి డబ్ల్యూ న్యూస్ లో మద్యం సిండికేట్ పై కథనం ప్రచురితం కావడం జరిగింది. మద్యం సిండికేట్ గా ఏర్పడి గ్రామాలలోని బెల్ట్ షాప్ లకు అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపడం దీంతో గ్రామాల్లో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కథనం రాయడం పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అదేవిదంగా మద్యం షాప్ లో వినియోగదారులకు సరైన సర్వీస్ ఇవ్వడం లేదంటూ వినియోగదారుల నుండి పలు ఆరోపణలు వినపడుతున్నాయి.గ్రామాల్లో బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మామూళ్ళ మత్తులో పడి చూసి చూడనట్టుగా వ్యవహారిస్తున్నారన్న ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో బెల్ట్ షాప్ లను అరికట్టే విదంగా చర్యలు తీసుకోవాలని, అలాగే నడికూడ మద్యం షాప్ ని సిండికేట్ గా ఏర్పాటు చేసి గ్రామాలలోని బెల్ట్ కు విక్రయిస్తున్న మద్యం షాప్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మహమ్మద్ గౌస్ పల్లిలో రోడ్డు ప్రమాదం... ఒకరి మృతి, మరొకరికి తీవ్ర గాయాలు







**ములుగు,ఫిబ్రవరి 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మహమ్మద్ గౌస్ పల్లిలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మల్లంపల్లి మండలం మమ్మద్ గౌస్ పల్లి గ్రామ పరిసరాల్లో జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన పోరిక బాలు (45) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. అతని భార్య ఉన్న పోరిక సునీత (42) తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉండగా, స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అనంతరం ఆమెను వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.స్థానికుల వివరాల ప్రకారం, రోడ్ క్రాస్ చేస్తుండగా అతివేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీకొట్టినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో సరైన హెచ్చరిక సూచిక బోర్డులు లేకపోవడం కూడా ఒక కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతంలో తరచూ వాహనాలు వేగంగా వెళ్తున్నాయని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. కారు డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా విచారణ కొనసాగుతున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.ఈ ప్రమాదంతో నందిగామ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి.



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 28 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణంలో కోనేటి వద్ద వెలసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవరోజు శనివారం చాముండేశ్వరి ఆలయంలో స్వామివారికి అలంకరించే కాసుల హారంకు పూజలు నిర్వహించి అనంతరం గరుడ సేవకు పట్టు వస్త్రాలు, వెండి కాసులహారం పురవీధుల్లో ఊరేగించి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామి వారికి కాసులు ఆరాన్ని సమర్పించారు. స్వామివారికి టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమూర్తి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, అధిక సంఖ్యలో భక్తులు, హిందూ జాగరణ సమితి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు...





**కరీంనగర్, ఫిబ్రవరి28(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా శనివారం స్థానిక కరీంనగర్లో మహాత్మ జ్యోతిబాపూలే మైదానంలో కరీంనగర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ ప్రధాన ప్రధాన కార్యదర్శి దుగ్గలి శ్రీధర్ ల ఆధ్వర్యంలో మేరు కులస్తుచే కేక్ కట్ చేయించి. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న మేరు కులస్తులు బీసీ కరీంనగర్ యువజన జిల్లా అధ్యక్షులు మంతెన కిరణ్ మాట్లాడుతూ చేతివృత్తి మీద ఆధారపడిన మేరు కులస్తులకు రెడీమేడ్ వస్త్ర వ్యాపారం చెంపపెట్టుగా మారిందన్నారు. వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న నిరుపేద కులస్తులని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని,డబుల్ బెడ్ రూములు అందజేయాలని కోరారు.ముఖ్యంగా కుట్టు పని మీద ఆధారపడి జీవిస్తున్న మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేయాలని ,టైలర్ షాపులకు ఉచిత కరెంటు వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేరు కులస్తులు మాడిశెట్టి శ్రీనివాస్ అనిల్ కిషోర్ గోపి ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# 50వ డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తా...

**- చెత్త సేకరణ కోసం నూతన ట్రాక్టర్ డివిజన్ కు కేటాయించిన సందర్భంలో కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు..**



**కరీంనగర్,ఫిబ్రవరి28(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ నగరపాలక సంస్థలో 50వ డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చి, ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు. చెత్త సేకరణ నిమిత్తం 50 డివిజన్ కు నూతన నూతన ట్రాక్టర్ కేటాయించిన సందర్భంగా శనివారం రోజున ఆ వాహనాన్ని బోయినపల్లి ప్రవీణ్ రావు ప్రారంభించి మాట్లాడారు. డివిజన్లో చెత్త సేకరణ నిమిత్తం నూతన ట్రాక్టర్ కేటాయించిన కరీంనగర్ నగరకు పాలక సంస్థ మేయర్, కమిషనర్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా డివిజన్లో పారిశుద్ధ్య పనులు, చెత్త సేకరణ కార్యక్రమాలు నిరంతరం సక్రమంగా జరిగేలా చేస్తామన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలని ప్రజలను ఆయన ఈ సందర్భంగా కోరారు. రోడ్లపైన చెత్తాచెదారాన్ని వేయవద్దని, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బందికి చెత్తను అందజేయాలని సూచించారు. డివిజన్ ను క్లీన్ డివిజన్ గా మార్చడానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. ప్రజలందరికీ సహాయ సహకారాలతో, సూచనలతో డివిజన్ ను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి నిరంతర కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి

**విద్యా కమిషన్ సిఫారసులు సవరించాలి: బీసీ జేఏసీ జిల్లా ఛైర్మన్ దాసరి ఉష**




**పెద్దపల్లి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని బీసీ జేఏసీ జిల్లా ఛైర్మన్ దాసరి ఉష డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లాలోని వివిధ విద్యా సంస్థల యాజమాన్యాలతో బీసీ జేఏసీ, సాధిక్ ఫౌండేశన్ ఆధ్వర్యంలో శనివారం సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వానికి విద్యారంగానికి 18 శాతం నిధులు కేటాయించాలని చెప్పిన సిఫారసులు సరి చేసుకోవాలని సూచించారు. 18 శాతం నిధులు ఎలా ఖర్చుపెడతారో స్పష్టత లేదన్నారు. జిల్లాల వారీగా విద్యాసంస్థల నిర్వాహకులు అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. హైకోర్టు అడ్వకేట్, సామాజిక ఉద్యమకారుడు సాదిక్ అలీ మాట్లాడుతూ ఇప్పటి వరకు కేవలం 6 నుండి 7 శాతం వరకు బడ్జెట్ లో విద్యారంగానికి నిధులు కేటాయించారని అన్నారు. రాహుల్ గాంధీ, సిఎం రేవంత్ రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు ఈనెలలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆదిశగా తమ పోరాటం కొనసాగుతుందని, పౌర సమాజాన్ని జాగృతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. సమావేశంలో నల్లవెల్లి శంకర్, బుచ్చిరెడ్డి, నీతా రెడ్డి, మల్లేశం, కిరణ్, ఉమామహేశ్వర్, కుమార్, సంతోష్, రాజు, సుధాకర్, రాజేందర్, మాలిక్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పాస్టర్‌కు ఏఐసిసి అండ

- సేవకుని కష్టములో తోడుగా ఏఐసిసి
- సేవకుల సంక్షేమమే లక్ష్యం మానవత దృక్పథాన్ని చాటిన ఏఐసిసి
- మండల అధ్యక్షుడికి 10 వేలు ఆర్థిక సహాయం



**కల్లూరు, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ (ఏఐసిసి) సేవకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్ తెలిపారు. సేవా ధృక్పథంతో పనిచేస్తున్న ఏఐసిసి ఆపదలో ఉన్న సేవకులను ఆదుకోవడం తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఏఐసిసి సత్తుపల్లి మండల అధ్యక్షులు రేజర్ల గ్రామానికి చెందిన ఖమ్మంపాటి రవి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆరోగ్యం మెరుగుపడడంతో డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన నేపథ్యంలో ఏఐసిసి నాయకులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి త్వరితగతిన సంపూర్ణ ఆరోగ్యం కలగాలని దేవుని ప్రార్థించారు.ఖమ్మంపాటి రవి కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, ఏఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ ఆధ్వర్యంలో రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సహాయాన్ని జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సేవకులకు తోడ్పాటు అందించడం బాధ్యతగా భావిస్తున్నామని నిర్మల్ కుమార్ తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు ఏనోష్ కుమార్ సూచనల మేరకు ఆపదలో ఉన్న సేవకునికి అండగా ఏఐసిసి ఉందని పేర్కొన్నారు. సేవకుల ఐక్యతతో ఏఐసీసీ బలపరిచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు పి.డి. దాసు, కల్లూరు మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, ఖమ్మంపాటి జయరాజు, ఇర్మియ తదితర సేవకులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో బొగ్గు లారీల పార్కింగ్‌తో రాకపోకలకు అడ్డంకి



**సత్తుపల్లి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఖమ్మం నుంచి రాజమండ్రి వైపు వెళ్లే ప్రధాన రహదారిపై సత్తుపల్లి పరిసరాల్లో బొగ్గు లారీల నిర్లక్ష్య పార్కింగ్ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా మూల మలుపు వద్దనే లారీలు రోడ్డు ప్రక్కన నిలిపివేయడం వల్ల రాకపోకలు నెమ్మదించడంతో పాటు ప్రమాదాల అవకాశాలు పెరుగుతున్నాయి.ప్రతిరోజూ భారీ వాహనాల రద్దీ ఉండే ఈ మార్గంలో లారీలు గంటల తరబడి పార్కింగ్ చేయడం సాధారణమైందని స్థానికులు వాపోతున్నారు. రహదారి వెడల్పు తక్కువగా ఉండటంతో ఒకవైపు లారీలు నిలిచిపోతే, మరోవైపు ప్రయాణించే వాహనాలకు సరైన స్థలం లేకపోవడం గమనార్హం. స్కూల్ బస్సులు, అంబులెన్స్‌లు, ద్విచక్ర వాహనదారులు ఈ పరిస్థితిలో తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్నారు.స్థానిక వ్యాపారులు, నివాసితులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించలేదని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం, మూల మలుపు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, నిర్దిష్ట సమయాల్లో లారీ రాకపోకలను నియంత్రించడం వంటి చర్యలు అవసరమని వారు సూచిస్తున్నారు.ఈ రహదారి ఖమ్మం నుంచి రాజమండ్రి వరకు అనుసంధానించే కీలక మార్గం కావడంతో రోజువారీ వాహన రద్దీ అధికంగా ఉంటుంది. ఇలాంటి ప్రాధాన్యమైన మార్గంలో రోడ్డు భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను నివారించేందుకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.సమస్య తీవ్రత దృష్ట్యా అధికారులు స్పందించి, రహదారి భద్రతను పరిరక్షించే చర్యలు చేపడితే ప్రయాణికులకు ఉపశమనం కలుగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# శ్యామల దేవి కళాశాలలో.. “అర్థ మంథనం” ఇంటర్ -కాలేజియేట్ క్విజ్






**హైదరాబాద్, ఫిబ్రవరి 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఎ. శ్యామల దేవి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో శనివారం బర్కత్‌పురా లోని కళాశాలలో ఆర్థిక విధానాలు, ఆర్థిక ప్రణాళిక మరియు బడ్జెట్ పరిణామాలపై విద్యార్థుల అవగాహనను పెంపొందించే లక్ష్యంతో -2026 కేంద్ర బడ్జెట్ పై ఇంటర్ -కాలేజియేట్ క్విజ్ పోటీ అయిన “అర్థ మంథనం”ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, వారు కీలకమైన బడ్జెట్ ముఖ్యాంశాలు మరియు జాతీయ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రశంసనీయమైన అవగాహనను ప్రదర్శించారు.ఈ క్విజ్‌ను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్‌లోని బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ విభాగం అధిపతి డాక్టర్ ఆర్. రాఘువేంద్రరావు నిర్వహించారు. విశ్లేషణాత్మక ఆలోచన, జట్టుకృషి మరియు సమాచార చర్చను ప్రోత్సహించే ఇంటరాక్టివ్ రౌండ్ల ద్వారా పాల్గొనేవారిని నిమగ్నం చేశారు.బి. లావణ్య కుమారి, ప్రిన్సిపాల్ ఈ చొరవను అభినందించారు. బాధ్యతాయుతమైన పౌరులను రూపొందించడంలో విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విజేతలకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు, మరియు పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లతో వారు చురుకుగా పాల్గొన్నందుకు ప్రశంసలు లభించాయి. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ డి. వసుంధర, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ దీపా నాయక్, శిరీష, ఇతర అధ్యాపక సభ్యులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధుల కోసం వినతి




**నడికూడ,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు భరోసా నిధులను విడుదల చేయాలని శనివారం తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ వరికెల కిషన్ రావు హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ రవి ని కలిసి వినతి అందజేశారు.

# సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్





**ములుగు ప్రతినిధి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):**నేషనల్ సైన్స్ డే సందర్భంగా బ్రిలియంట్ గ్రామర్ స్కూల్ లో నిర్వహించిన సైన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఈరోజు ములుగు మున్సిపల్ పరిధిలోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ దగ్గర గల బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రోగ్రాం కు ముఖ్య అతిథిగా హాజరై న ములుగు మున్సిపల్ చైర్మన్ శ్రీమతి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి గారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే సైన్స్ పై అవగాహన పెంచుకొని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా గొప్ప లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ప్రయాణించాలని అన్నారు. చదువుతోపాటు సంస్కారం కూడా చాలా ముఖ్యమని తెలియజేశారు. అనంతరం స్కూల్ యాజమాన్యం ములుగు మున్సిపల్ చైర్మన్ శ్రీమతి చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి గారిని మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ వేర్ అధికారి జయదేవ్ గారు, ములుగు మున్సిపల్ 4వ వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజన్ చారి,పాఠశాల చైర్మన్లు నరేష్,సంతోష్ పాఠశాల ప్రిన్సిపల్ నరహరి, సైన్స్ టీచర్స్ విజయ్, ఇస్రత్ పాషా, కళ్యాణి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేడు అక్షరాలతోవ 8వ వార్షికోత్సవ మహోత్సవం




**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాల తోవ వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం ఖమ్మంలోని జెడ్పీ సమావేశ మందిరంలో జరుగనుంది. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల పోటీల విజేతలకు అక్షరాల తోవ పురస్కారాన్ని అందించనున్నారు. ఆదివారం అక్షరాభిషేకం పేరుతో నిర్వహించిన కవితల పోటీల విజేతలను సన్మానించనున్నారు. అనంతరం విజేతల కథలు, కవితలతో రూపొందించిన అక్షరాల తోవ సంకలనాన్ని ఆవిష్కరించనున్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో పలు అంశాలపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సన్మానం చేయనున్నారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సాహితీ వేత్త మువ్వా శ్రీనివాసరావు, ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద, పరిశ సీతారత్నం ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య, నాయిబ్రాహ్మణ సేవా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రముఖ కథా రచయిత మంత్రిప్రగడ శ్రీనివాసరావు హాజరు కానున్నట్లు అక్షరాల తోవ సాహితీ సంస్థ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మంలోని కవులు, సాహితీవేత్తలు, సాహిత్యాభిమానులు ఈ వార్షికోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఎల్ఎస్‌సీఎస్‌లో రూ.8.16 లక్షల దుర్వినియోగం....


**డ్రాయింగ్ అధికారుల బాధ్యతపై ప్రశ్నలు...**
**మాజీ చైర్మన్ ఒంటరి బాధ్యతేనా? సీఈఓ, సిబ్బంది పాత్రపై కూడా విచారణ...**
**సెక్షన్ 52 తనిఖీ లో అవకతవకలు..**
**సెక్షన్ 60 కింద రికవరీ ప్రక్రియ వేగవంతం...**
**బాధ్యులపై వ్యక్తిగత సర్‌చార్జ్‌కు సూచనలు**

**కల్లూరు, ఫిబ్రవరి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సర్క్యులర్ లు అమలు సీఈవో బాధ్యతేడ రికవరీ మాత్రం చైర్మన్ పైనేనా...? ధాన్యం కమిషన్ అవకతవకలపై సంఘంలో తీవ్ర చర్చ మొదలైంది.సంఘంలో బ్యాంకు నుంచి వచ్చే ప్రతి సర్క్యులర్‌ను అమలు చేయాల్సిన ప్రాథమిక బాధ్యత సీఈవో పైనే ఉండగా, ధాన్యం కమిషన్‌కు సంబంధించిన అవకతవకల వ్యవహారంలో కేవలం చైర్మన్‌ను మాత్రమే బాధ్యుడిగా నిలబెట్టడం పలు అనుమానాలకు తావిస్తోంది. కమిషన్ మొత్తాన్ని సీఈవో మరియు సిబ్బంది పంచుకున్నారనే ఆరోపణలు విచారణ సమయంలోనే వెలుగులోకి వచ్చాయని సమాచారం.విచారణాధికారుల ఎదుట సీఈవో కూడా పరిపాలనా ప్రక్రియలో భాగస్వామిగా ఉన్నట్లు అంగీకరించారని తెలిసింది. అయినప్పటికీ రికవరీ చర్యలు మాత్రం చైర్మన్‌పైనే కేంద్రీకరించడం సంఘ సభ్యుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.సర్క్యులర్ అమలు చేయాల్సింది సీఈవో అయితే, అక్రమాల బాధ్యత చైర్మన్ పైనే ఎందుకు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇది పరిపాలనా లోపమా..? లేక బాధ్యతలను తప్పించుకునే ప్రయత్నమా...? అన్నది స్పష్టత రావాల్సిన అంశమని సభ్యులు అంటున్నారు.నిజానిజాలు వెలికి తీయాలని, కమిషన్ పంపకాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి సంబంధితులందరినీ సమానంగా బాధ్యుల్ని చేయాలని సంఘ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. పారదర్శకత లేకపోతే సంఘ ప్రతిష్ట దెబ్బతింటుందని వారు హెచ్చరిస్తున్నారు.కల్లూరు విశాల





పరపతి సహకార సంఘం (ఎల్ఎస్‌సీఎస్) లో వెలుగులోకి వచ్చిన రూ.8,16,000/- ఆర్థిక అవకతవకల వ్యవహారం కొత్త మలుపు తీసుకుంది. సొసైటీ మాజీ డైరెక్టర్ కృష్ణంశెట్టి నరసింహారావు 22 నవంబర్ 2024న సొసైటీ జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు విచారణకు ఆదేశించడం జరిగింది. కల్లూరు సొసైటీలో అవకతవకలు విచారణ ద్వారా వెలుగులోకి రావడంతో సహకార శాఖ కఠిన చర్యలకు శ్రీకారం చుట్టింది. మాజీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు 8.16 లక్షలు దుర్వినియోగం చేసినట్లు నిర్ధారణ అయింది. మాజీ చైర్మన్ బోబోలు లక్ష్మణరావు పై రికవరీ ప్రక్రియ ప్రారంభమైనప్పటికీ, ఈ మొత్తాన్ని డ్రా చేసిన విధానం, ఆమోదించిన అధికారులు, అమలు చేసిన సిబ్బంది పాత్రపై కూడా విస్తృత చర్చ మొదలైంది. తెలంగాణ ప్రభుత్వం సహకార శాఖ ఆదేశాల మేరకు తెలంగాణ సహకార సంఘాల చట్టం, 1964 సెక్షన్ 52 కింద అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఉషారాణి ద్వారా జరిగిన తనిఖీలో 2019-20 లో రూ.2,75,000/- మరియు 2020-21లో రూ.5,41,000/- వరి కమిషన్ పేరుతో సిబ్బందికి చెల్లించడంలో తీవ్రమైన అక్రమాలు అదనపు చెల్లింపులు జరిగినట్లు నిర్ధారణ అయింది. ఈ చెల్లింపులు ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈఓ జారీ చేసిన సర్క్యులర్ =ఎ.చీశీ.1164/ూఎఎ/2016-17, తేదీ 03-10-2016 నిబంధనలకు వ్యతిరేకంగా జరిగినట్లు స్పష్టంగా నివేదిక వెల్లడించింది. ఈ నేపథ్యంలో సంఘం మాజీ అధ్యక్షుడు బోబోలు లక్ష్మణరావు పై బాధ్యతను నిర్ధారిస్తూ ఆయన నుంచే మొత్తం రికవరీ చేయాలని తనిఖీ అధికారులు సిఫార్ చేశారు.





| క్రమ సంఖ్య | స్టాఫ్ పేరు | 2019-20 కమిషన్ | 2020-21 కమిషన్ |
|---|---|---|---|
| 1 | బి.శ్రీనివాసరావు | 191000/- | 231800/- |
| 2 | పి.పుల్లారావు | 150000/- | 150000/- |
| 3 | యం.వెంకటేష్ | 40000/- | 40000/- |
| 4 | యం.రాంబాబు | 40000/- | 40000/- |
| 5 | ఆర్.శ్రీనివాసరావు | 40000/- | 40000/- |
| 6 | యస్.కె.మౌలానా | 40000/- | 40000/- |
| | Total | 501000/- | 541000/- |

సహకార సంఘాల చట్టం, 1964 లోని సెక్షన్ 60 ప్రకారం తదుపరి చట్టపరమైన చర్యలు ప్రారంభించామని జిల్లా సహకార అధికారి స్పష్టం చేశారు. సహకార సంఘాల నిధులు సభ్యులు సొమ్ము అని, వాటి దుర్వినియోగం ఏ పరిస్థితులను సహించమని అధికారులు హెచ్చరించారు. నోటీసు అందుకున్న మాజీ చైర్మన్ నిర్దిష్ట గడువులోగా 8.16 లక్షలు రూపాయలు మొత్తం చెల్లించకపోతే చట్టపరమైన రికవరీ చర్యలు, అవసరమైతే ఆస్తుల అటాచ్మెంట్ వంటి కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తుంది. సహకార సంఘాలలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారము తప్పనిసరి అని పేర్కొంటూ, ఇటువంటి అక్రమాలకు పాల్పడిన వారిపై ఎలాంటి రాజీ ఉండదని సహకార శాఖ స్పష్టం చేసింది. సభ్యుల నమ్మకాన్ని ద్రోహం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా ఇతరులకు గట్టి హెచ్చరిక ఇవ్వాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామంతో జిల్లా సహకార సంఘాల వ్యవహారాలపై చర్చ మొదలైంది. సభ్యులు తమ నిధుల భద్రత పై ఆందోళన వ్యక్తం చేస్తుండగా శాఖ చర్యలను స్వాగతిస్తున్నారు. సభ్యుల సొమ్ము పవిత్రమైనదని దుర్వినియోగం చేసిన ప్రతి రూపాయి వసూలు చేస్తామని సహకార శాఖ అధికారులు స్పష్టం



GOVERNMENT OF TELANGANA
COOPERATION DEPARTMENT

From:
Sri.G.Gangadhar, M.A.,BLISc,HDCM.,
JR/District Cooperative Officer,
Khammam.

To
Sri.Krishnamshetti Narasimha Rao,
S/o Nagaiah,
Director, LSCS., Kalluru.
Kalluru Mandal.

Rc. No. 877/2025- C, Dated:12.02.2026.

Sir,

Sub: Cooperation Department- LSCS Ltd, Kalluru-Certain irregularities reported in LSCS Ltd., Kalluru -Inspection under section 52 of TCS Act 1964 conduct into the affairs of the Society – Reg.

Ref: 1.Petition filed by Sri.Krishnamshetti Narasimha Rao, dt:22/11/2024.
2. Inspection report U/s 52 of TCS Act Smt.N.Usha Rani, Asst.Registrar , Field, Kalluru, Dated:10.06.2025
3. Petition filed by Sri.Krishnamshetti Narasimha Rao, Director of LSCS Ltd., Kalluru dated:11/11/2025.

*****

I invite your attention to the reference cited Basing on your petition reference 1st cited, Inspection U/s 52 of TCS Act 1964 into the affairs of Kalluru was conducted by Smt.N.Usha Rani, Asst. Registrar field Kalluru and she has submitted report vide reference 2nd cited with the following findings:

The Inspection officer reported that paddy Commission amount was irregularly paid to staff. Paddy Commission amount of Rs.2,75,000/- paid to staff during the year 2019-20 and Rs.5,41,000/- during the year 2020-21 contrary to the Circular issued by the Ceo, DCCbank Ltd., Khammam Rc.No.1164/Adm/2016-17, dated.03.10.2016. Total amount of Rs.8,16,000/- excess paid to staff.

Further mentioned that, Sri. Bobolu Laxmana Rao , Ex- President of the Society has irregularly paid an amount of Rs.8,16,000/- to staff violating the circular of DCCB Ltd. Khammam and recommended to recover the said amount from Sri. Bobolu Laxmana Rao , Ex- President. Notice issued to Sri.Bobolu Laxman Rao PIc / Chairmen of the Society for recovery of misappropriated amount.

In this connection it is informed that followup action U/s 60 of TCS Act 1964 on the Inspection report is being taken up by this office.

Yours faith fully
JR/ District Co-operative Officer,
Khammam.

To
Copy to the Asst. Registrar/PIC PACS Ltd., Kalluru.
Copy to the Secretary , LSCS Ltd. Kalluru for necessary action.

చేస్తున్నారు.**డ్రా ప్రక్రియలో ఎవరి పాత్ర?** సాధారణంగా సహకార సంఘాల్లో నిధుల డ్రాయింగ్ ప్రక్రియలో చైర్మన్ లేదా అధ్యక్షుడు ఆమోదంతో సీఈఓ లేదా కార్యదర్శి బిల్లులు సిద్ధం చేసి అకౌంటెంట్ ఎంట్రీలు**బ్యాంక్ ద్వారా చెక్ క్లియరెన్స్** అనే దశలు ఉంటాయి. ఈ నేపథ్యంలో సీఈఓకి తెలియకుండానే ఇంత పెద్ద మొత్తం డ్రా కావడం సాధ్యమేనా... అన్న ప్రశ్న సభ్యుల్లో తలెత్తుతోంది.అధికారుల సమాచారం ప్రకారం చెల్లింపులకు చైర్మన్ ఆమోదం ఉన్నట్లు రికార్డుల్లో కనిపిస్తోంది. సర్క్యులర్ నిబంధనలకు విరుద్ధమని తెలిసినా అమలు చేసిన సిబ్బంది బాధ్యతను కూడా విచారణలో భాగంగా తీసుకుంటున్నారు.తనిఖీ నివేదికలో ప్రధాన బాధ్యత మాజీ చైర్మన్‌పై నిర్ధారించినప్పటికీ, సెక్షన్ 60 కింద సర్‌చార్జ్ ప్రక్రియలో వ్యక్తిగత బాధ్యత సూత్రం వర్తించవచ్చు. అంటే నిర్ణయం తీసుకున్న అధికారి అమలు చేసిన కార్యనిర్వాహక అధికారి ఆర్థిక లావాదేవీలు నమోదు చేసిన సిబ్బందివారి పాత్ర కొంత శాతం మేరకు బాధ్యత నిర్ణయించే అవకాశం ఉంది.**సీఈఓకి తెలియకుండానే డ్రా జరిగిందా?** సంఘ నిబంధనల ప్రకారం సీఈఓ సంతకం లేకుండా పెద్ద మొత్తాల చెల్లింపులు జరగడం సాధారణంగా సాధ్యం కాదు. కాబట్టి సీఈఓ సంతకం ఉన్నదా... బోర్డు తీర్మానం నమోదైందా... సిబ్బంది హాజరు రిజిస్టర్, కమిషన్ లెక్కలు సక్రమమా?అన్న అంశాలపై కూడా అధికారులు మళ్లీ సమగ్ర పరిశీలన చేస్తున్నారు.**రికవరీ ఎలా?** మాజీ చైర్మన్‌కు నోటీసు జారీ అయింది. నిర్దిష్ట గడువులోగా రూ.8,16,000 చెల్లించకపోతే వ్యక్తిగత ఆస్తులపై అటాచ్‌మెంట్, అవసరమైతే సివిల్ రికవరీ ప్రక్రియ చేపట్టే అవకాశం ఉంది. అదే సమయంలో, సీఈఓ లేదా ఇతర సిబ్బంది పాత్ర నిర్ధారణైతే, వారి మీద కూడా సర్‌చార్జ్ ఆర్డర్లు జారీ అయ్యే అవకాశం ఉందని సమాచారం.**సభ్యుల్లో ఆందోళన** సభ్యుల నిధులు రక్షించడంలో ఎలాంటి రాజీ ఉండదని సహకార శాఖ స్పష్టం చేసింది. బాధ్యులు ఎవరైనా సరే ప్రతి రూపాయి తిరిగి వసూలు చేస్తాం అని అధికారులు హెచ్చరించారు. ఈ వ్యవహారం జిల్లా లో, కల్లూరు ప్రాంత సహకార సంఘాల్లో పారదర్శకతపై పెద్ద చర్చకు దారి తీసింది. పూర్తి బాధ్యుల వివరాలు వెలుగులోకి రావాల్సి ఉందని సభ్యులు కోరుతున్నారు.

# విజ్ఞానం ద్వారా సమాజానికి సేవ చేయాలి

**శ్రీ చైతన్య కరికులంలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు**
**15 వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ శ్రీధర్ రాజా**

**సత్తుపల్లి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతి విద్యార్థి విజ్ఞానం ద్వారా సమాజానికి సేవ చేయాలని 15 వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్ శ్రీధర్ రాజా అన్నారు. శనివారం సత్తుపల్లి పట్టణం నందు శ్రీ చైతన్య కరికులంలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నిర్వహించే ఈ వేడుకను భారత ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి. వి. రామన్ జ్ఞాపకార్థంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన 15వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ ఎస్. శ్రీధర్ రాజా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థుల ప్రదర్శనలను పరిశీలించారు.చిన్నారులు సైన్స్, సోషల్ వర్కింగ్ మోడల్స్‌ను అద్భుతంగా ప్రదర్శించారు. తమ



సృజనాత్మకత, ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, సాంకేతిక అభివృద్ధి, ఆరోగ్య అవగాహన వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన మోడల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాఠశాలలో సేవలందిస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను సన్మానించారు. వారి కృషి, మార్గదర్శకత వల్లే విద్యార్థులు విజ్ఞాన రంగంలో ముందుకు సాగుతున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యఅతిథి శ్రీధర్ రాజా చిన్నారులను అభినందిస్తూ, విజ్ఞానం ద్వారా సమాజానికి సేవ చేయాలని ప్రోత్సహించారు. అలాగే పాఠశాల శ్రీ చైతన్య చైర్మన్




శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. వారి కృషి వల్లే విద్యార్థులు విజ్ఞాన రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని కొనియాడారు. అలాగే చిన్నారులను ఆశీర్వదిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ వర్కింగ్ మోడల్స్‌తో పాఠశాల ఆవరణ అంతా కళకళలాడింది. విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలు అందరినీ ఆకట్టుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, విజ్ఞానంపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సత్కారం

**మీడియా ఐక్యత అభినందనీయం సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు**





**ఉప్పల్ ఫిబ్రవరి 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులను తెలంగాణ జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రామిడి వెంకట్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరం ఫౌండర్, చైర్‌పర్సన్ డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రామిడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు, నూతన అధ్యక్షులు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఐక్యంగా ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కమిటీ సమన్వయంతో పనిచేసి మీడియా ప్రతిష్ఠను పెంచాలని సూచించారు.క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి సమితి నాయకులు రాకేష్ గైకౌడ్, ఆర్. సాకూర్, హర్ష ఆస్థాన, ఆంజనేయులు, జె .సైదులు మరియు ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇల్లు కూల్చడం అన్యాయం...

**- వారికి అక్కడే నివాసాలు ఏర్పాటు చేయాలి**
**- పేదలకు ఒక నీతి పెద్దలకు ఒక నీతినా...**
**- న్యాయం జరిగే వరకూ బాధితుల అండగా ఉంటాం**
**- అరుణోదయ సాంస్కృతిక అధ్యక్షురాలు విమలక్క**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వెలుగుమట్ల భూదాన భూముల్లో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గమైన చర్య అని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క అన్నారు. శనివారం సాయంత్రం భూదాన భూముల్లో పేదల ఇండ్లు కూలగొట్టిన ప్రాంతాన్ని పరిశీలించి అనంతరం అక్కడే ఉన్న బాధితులతో మాట్లాడారు. అక్కడ ఉన్న పేదలు విమలక్కను చూసి కంటతడి పెట్టుకుని, వారి గోడు వెళ్ళబోసుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నామని, రెక్కాడితే కానీ డొక్కాడని మేమంతా అప్పో సప్పో చేసుకొని ఇల్లు కట్టుకున్నామన్నారు. ఇప్పుడు ఇళ్లను కూలిస్తే మాకు దిక్కు ఎవరని బోరున విలపిస్తూ తెలిపారు. భాదితులతో మాట్లాడి సంఘటన పూర్వపరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ... పేదలపై ప్రభుత్వం ఇలా చేయడం సరికాదన్నారు. భూదాన్ భూముల్లో పేదల ఇల్లు కట్టుకుంటే వారికి పట్టాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం దగ్గరుండి కూల్చడం ఎంతవరకు సబబు అన్నారు. పాలకులు ఎవరైనా పేదలకు ఒరిగేది ఏమీ లేదని,







పేదల పట్ల పాలకులకు చిన్నచూపు ఉంటూ వస్తుందన్నారు. అక్కడే ఇల్లు కట్టించేంతవరకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తరపున మేమంతా అండగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. పేదల ఇళ్ల స్థలాల కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని, ఆమె పేదలకు భరోసానిచ్చారు. అనంతరం అంబేద్కర్ భవన్లో ఉన్న బాధితులను పరామర్శించి కన్నీళ్లు పెట్టుకుంటున్న మహిళలను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పర్శ అధ్యయన వేదిక జిల్లా అధ్యక్షులు కాకి భాస్కర్, ప్రముఖ అడ్వకేట్ మేకల సుగుణరావు, అరుణోదయ మల్సూర్, కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో ద్వారా ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు

**• కేవలం 151 రూపాయలతో భక్తుల చెంతకు తలంబ్రాలు**
**• పోస్టర్ ఆవిష్కరించిన సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ**



**సత్తుపల్లి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరగబోయే శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణోత్సవ ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు కేవలం 151 రూపాయలతో అందజేయనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం వారి కార్యాలయం నందు తలంబ్రాల పోస్టర్ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి భద్రాచలం వెళ్ళలేని భక్తుల సౌకర్యార్థం టీజీఎస్ఆర్టిసి లాజిస్టిక్స్ ద్వారా ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇంటి వద్దకు చేరవేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలో ముత్యాల తలంబ్రాలు కావలసినవారు ఆన్లైన్ ద్వారా www. tgsrtclogistics.gov.in బుకింగ్ చేసుకోవచ్చునని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్ లలో కూడా సంప్రదించవచ్చునని అన్నారు. మరిన్ని వివరాలకు సత్తుపల్లి 9154298585 & 7981790551, అశ్వరావుపేట 7337072844, వివెం బంజర 8185851075, కల్లూరు 8688972823, అన్నపురెడ్డిపల్లి 9701573644 నంబర్లకు ఫోన్ చేసి కూడా బుకింగ్ చేసుకోవచ్చని అన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో మేనేజర్ గురజాల లక్ష్మీనారాయణ తో పాటు అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి, ఏడీసీలు ఇబ్రాయిల్, అప్పారావు, ఆఫీస్ సిబ్బంది బాబురావు, కోటేశ్వరరావు, విబిఓ కిన్నెర ఆనందరావు, కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్కె మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల బాధితులకు వెంటనే న్యాయం చేయాలి!

**- కూల్చిన చోటే ఇళ్ళు నిర్మించి ఇవ్వాలి**

**- సమస్య 31 ఎకరాలలోనిదని, మిగతా 31 ఎకరాల భూమి సంగతి ఏమిటి.?**

**- సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**





**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వెలుగు మట్ల భూ బాధితులకు వెంటనే న్యాయం చేయాలని కూల్చిన చోటే ప్రభుత్వం బాధితులకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని బి.వి రాఘవులు డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదల ఇళ్లను కూల్చిన వెలుగుమట్ల ప్రాంతాన్ని ఆయన సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 10 సంవత్సరాలకు పైగా వెలుగుమట్లలో ఇళ్లను నిర్మించుకొని 650 మంది పైగా పేద కుటుంబాలు నివసిస్తున్నారని, వారిని 2 వేల మంది పైగా పోలీసులు మోహరించి ఖాళీ చేయడం దుర్మార్గమని విమర్శించారు. యుద్ధ వాతావరణాన్ని సృష్టించి కోట్ల రూపాయల ఆస్తిని నష్టం చేసి, ఇంతటి విధ్యాసాన్ని ఏ ప్రభుత్వం చేయలేదని తీవ్రంగా ఖండించారు. ఈ చర్య వెనక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయో, ప్రభుత్వం జిల్లాలోని ముగ్గురు మంత్రులు తెలియజేయాల్సింది అవసరం ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో భూదాన్ 62 ఎకరాలు ఉందని అనేక సందర్భాల్లో అధికారులు, మీడియా సంస్థలు, ప్రాక్టీస్ వచ్చాయని ప్రకటిస్తూ వచ్చాయని ప్రస్తుతం సమస్య 31 ఎకరాలలోనిది అని, మిగతా 31 ఎకరాల భూమి సంగతి ఏమిటని ఆయన ప్రశ్నించారు? కేవలం ఆసరా లేని పేదలపైన ప్రభుత్వం ప్రతాపం చూపుతూ, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, సంస్థలకు ప్రయోజనం చేసేలా వ్యవహరించడం దారుణమని ఆయన విమర్శించారు. వారం రోజుల్లో బాధితుల సమస్యను సక్రమంగా పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్తామని, అప్పుడు కూడా పరిష్కారం కాకపోతే ఇండియా బ్లాక్ పార్టీల దృష్టికి కూడా తీసుకువెళ్లి జాతీయ స్థాయిలో చర్చ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుదర్శన్ రావు జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నాయకులు వై. విక్రమ్, బండి రమేష్ , బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, బొంతు రాంబాబు, కళ్యాణ వెంకటేశ్వరరావు, బండి పద్మ, పొన్నం వెంకటేశ్వర్లు, బండారు రమేష్ దొంగల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# 108కి ఫోను రాగానే స్పందించాలి: జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్




**నడికూడ, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికుడ మండలంలో ఉన్న 108 అంబులెన్స్ ను జిల్లా మేనేజర్ శ్రీనివాస్ శనివారం తనిఖీ చేశారు.అంబులెన్స్ లో అన్ని రకాల అత్యవసర మందులు, రిజిస్టర్లు కాలం చెల్లిన మందులు మరియు వైద్య పరికరాలు ఎలా పనిచేస్తున్నాయో తనిఖీ చేశారు.అత్యవసర,ఆపద సమయంలో ప్రజలు 108 కి కాల్ చేయగానే వెంటనే స్పందించి ప్రమాద స్థలికి చేరుకొని అత్యవసర వైద్యం చేసి గవర్నమెంట్ హాస్పిటల్ కి చేర్చాలని సూచించారు. ఎండాకాలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, ఎండాకాలంలో వచ్చే ప్రమాదాల గురించి సిబ్బందికి సూచించారు.ఎండాకాలంలో అత్యవసర సమయంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు గాని గ్లూకోజులు గ్లూకోన్ డి ఐస్ ప్యాక్ లు అందుబాటులో ఉంచామని తెలిపారు. గత జనవరి,ఫిబ్రవరిలో ఇప్పటి వరకు 170కేసులు ప్రాణాలు కాపాడునట్లు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ ఏం టి సంజీవ్,సతీష్,పాయిలెట్ రాము,పున్నం చందర్, గురునాథ్ పాల్గొన్నారు.



# భూదాన భూముల్లోనే డబుల్ బెడ్రూంలు నిర్మించి ఇవ్వాలి

**- వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి**



**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భూదాన భూమి బాధితులకు అక్కడే డబుల్ బెడ్రూం లు నిర్మించి ప్రభుత్వం మానవత్వం చాటుకోవాలని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇందిరమ్మ ఇల్లు కాకుండా బాధితులకు అక్కడే డబుల్ బెడ్ రూమ్ లు నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. కాయా కష్టం చేసి సంపాదించిన సొమ్ముతో ఇండ్లు నిర్మించుకుని గత పది ఏళ్లుగా జీవిస్తున్న పేదలను నిర్దాక్షిణ్యంగా వారి ఆస్తులతో కూడి ఉన్న ఇండ్లను వారి కళ్లెదుటే కూల్చివేసి తీవ్ర మనోవేదనకు గురిచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజల సొమ్ముతో ప్రభుత్వాన్ని నడిపే పాలకులు వారి ఆస్తులతో కూడిన ఇండ్లను ధ్వంసం చేసిన పాలకులను జీవితాంతం గుర్తుంచుకుంటారని దుయ్యబట్టారు. భూదాన్ భూమి 62 ఎకరాల్లో 31 ఎకరాలు పోతే మిగతా 31 ఎకరాల గురించి ఎందుకు మాట్లాడటం లేదని విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో.. ప్రభుత్వ భూముల్లో పేదలు 20 ఏండ్లుగా ఇండ్లు నిర్మించుకొని జీవిస్తున్నారని నిర్దాక్షణంగా పోలీసులను అడ్డుపెట్టుకొని ఇళ్లను కూలగొట్టి ఆ స్థలం నుంచి పేదలను వెళ్లగొట్టారు. నేడు అదే ప్రభుత్వ భూముల్లో కార్పొరేట్ శక్తులు 5 అంతస్తుల బిల్డింగ్ లు నిర్మించి కోట్లకు పడగలెత్తితే ప్రభుత్వ అధికారులు కానీ, రాజకీయ పార్టీలు కానీ, ప్రజల కష్టసుఖాల్లో పాల్పంచుకుంటానన్న కమ్యూనిస్టులు కానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. అంతేకాకుండా గత ప్రభుత్వాలలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న గత మంత్రులు, గత ప్రజాప్రతినిధులు, గత అధికారులు జీవో 58, 59 ల ద్వారా క్రమబద్ధీకరించుకుంటే ఎవరైనా అడిగిన దాఖలాలు గాని, అట్టి భూముల నుండి వారిని తొలగించడం గాని, నిలదీయడం కానీ నేడు ఏర్పాటైన ప్రభుత్వంతో సహా రాజకీయ పార్టీల నాయకులు గానీ, కమ్యూనిస్టులు గానీ అడిగిన దాఖలాలు లేవన్నది నేడు స్పష్టంగా కనబడుతుందని ఆరోపించారు. భూదాన భూముల్లో ఇల్లు నిర్మించుకొని గత పది ఏళ్లుగా జీవిస్తున్న పేదలను తొలగించి రేపు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం ఖాయమని గత ప్రభుత్వం వలె ఇది కూడా రాబోయే రోజుల్లో రుజువు అవుతుందని ఆరోపించారు. భూదాన భూముల్లో పేదల ఇండ్లను కూల్చక ముందే కమ్యూనిస్టు పార్టీలు, ప్రజాస్వామ్యకవాదులు రాజకీయ పార్టీలు రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు చేసినట్లయితే నేడు పేదలకు ఇంత దారుణం జరిగి ఉండేది కాదని, పూర్తిగా పేదల ఆస్తులను ధ్వంసం చేసి రోడ్డు మీద పడేసిన తర్వాత కమ్యూనిస్టు నాయకులు పార్టీలు ఇతర రాజకీయ పార్టీల నాయకులు సానుభూతితో పరామర్శించటం బాధాకరమన్నారు. ఇకనైనా భూదాన పేదలకు న్యాయం జరిగే వరకూ ఉద్యమాన్ని తీవ్రతరం చేసి ప్రభుత్వం మెడలు వంచి వారికి న్యాయం చేసే విధంగా కృషి చేయాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కమ్యూనిస్టు పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులను కోరారు. బాధితులకు న్యాయం జరిగేవరకు తమ సంఘం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు తీర్మానాన్ని ఆమోదించినట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో సరోజినీ, నాగేంద్ర, నాగమణి, రంగమ్మ, సుభద్ర, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# ఘనంగా మాదిగ న్యాయవాదుల అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవం




**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మాదిగ న్యాయవాదుల అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సంఘ అధ్యక్షుడు తేళ్ళూరి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కొల్లి నాగేశ్వరరావు పాల్గొని సంఘ లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణపై వివరించారు. కమిటీ సభ్యులు సీనియర్ న్యాయవాది చేకూరి ముక్తేశ్వరరావు, కోశాధికారి నార్లపాటి అరుణ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు బొడ్డు రాములు, బీవీ రాఘవులు, కొలకలూరు ప్రసాద్ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. న్యాయవాదుల గుమ్మస్తాల సంఘం ప్రతినిధులు నాగరాజు, సోమయ్య, నరసింహారావు, జనార్ధన్ లు హాజరై సంఘానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సభలో వారు మాట్లాడుతూ.. సంఘ నాయకులు మాదిగ వర్గానికి చెందిన న్యాయవాదుల ఐక్యత, పరస్పర సహకారం, న్యాయ పరిరక్షణ ముఖ్యమని పేర్కొన్నారు. యువ న్యాయవాదులకు మార్గదర్శనం చేయడం, న్యాయ సేవల్లో సామాజిక న్యాయం సాధించేందుకు కృషి చేయడం సంఘ ప్రధాన లక్ష్యమని తెలిపారు.సభలో ముఖ్య తీర్మానాలు ఆమోదించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి ఈసీ సభ్యులు సమావేశమై ప్రధాన అంశాలపై చర్చించి సమస్యలకు పరిష్కార మార్గాలు కనుగొనాలని నిర్ణయించారు. అలాగే రాబోయే బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఏ వ్యక్తిని ప్రత్యేకంగా బలపరచకుండా కమిటీ స్వతంత్రంగా, తటస్థంగా వ్యవహరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘ బలోపేతం కోసం సభ్యత్వ విస్తరణ, న్యాయ అవగాహన శిబిరాల నిర్వహణ, సామాజిక న్యాయం కోసం చట్టపరమైన పోరాటాలకు మద్దతు ఇవ్వాలని సభలో నిర్ణయించారు. ఈ కార్యక్రమం న్యాయవాదుల ఐక్యతా నినాదాలతో ముగిసింది.

# నారాయణపూర్ నిర్వాసితులకు అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర ఫిబ్రవరి 28(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మండలంలో ఈరోజు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు పరిహారం కోసం రూ. 20 కోట్లు మంజూరు చేయాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే.గంగాధర మండలంలోని నారాయణ పూర్ రిజర్వాయర్‌ను పూర్తి చేసి, భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడంలో తనకున్న చిత్తశుద్ధిని మరోసారి చాటుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. నారాయణపూర్ రిజర్వాయర్ భూ సేకరణ చేసి, నిర్వాసితులకు పరిహారం అందజేయ డానికి నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా నారాయణపూర్ భూ నిర్వాసితులకు పరిహారం అందజేయడానికి ఇప్పటికే ప్రభుత్వం నుండి రూ. 23.50 కోట్లను మంజూరీ చేయించారు. శుక్రవారం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని మరోసారి హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నారాయణపూర్ రిజర్వాయర్ పరిహారం కోసం మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరారు. పరిహారం మంజూరుకు ఉత్తం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్లలో బిఆర్ఎస్ పాలకులు నారాయణపూర్ ముంపు బాధితులను పట్టించుకోలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నారాయణపూర్ నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వాసితులకు పరిహారం చెల్లించడానికి రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మరో రూ. 20 కోట్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకొని వారికి న్యాయం చేస్తామని తెలిపారు. కాగా పరిహారం మంజూరుకు హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తం రెడ్డికి ఎమ్మెల్యే సత్యం కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్‌లో నూతన మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మెండి చంద్రశేఖర్..



**కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 28(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొలగాని శ్రీనివాస్ ని మేయర్ ఛాంబర్‌లో 53 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా నగర అభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజలకు మెరుగైన సేవలందించడం వంటి అంశాలపై చర్చించారు. నగరాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ మేయర్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.


# భూముల కూల్చివేతలపై తీన్మార్ మల్లన్న ఆగ్రహం

**• "బీసీల గూళ్లు కూల్చితే ప్రభుత్వం కూలిపోతుంది"**



**ఖమ్మం, ప్రతినిధి ఫిబ్రవరి 28 (పిసీడబ్ల్యూ న్యూస్):** భూదాన్ భూముల విషయంలో పేద బీసీ కుటుంబాలపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన బాధితులతో ఖమ్మంలో ముఖాముఖి సమావేశమైన ఆయన, "బీసీల గూళ్లు కూల్చితే ప్రభుత్వం కూలిపోతుంది" అంటూ హెచ్చరించారు.రంగారెడ్డి జిల్లాలో 14 వేల ఎకరాలు, నల్గొండలో 12 వేల ఎకరాలు, మహబూబ్‌నగర్‌లో 15 వేల ఎకరాలు, ఖమ్మంలో 6 వేల ఎకరాలు కలిపి మొత్తం 65 వేల ఎకరాల భూదాన్ భూములు అగ్రవర్ణాల కబ్జాలో ఉన్నాయని, అయితే పేద బీసీ కుటుంబాల 62 ఎకరాల భూములపైనే చర్యలు ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. "మాకో న్యాయం మీకో న్యాయం అనే ద్వంద్వ వైఖరి ఎందుకు?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు."మా పొట్టకొట్టి మా గూడు కూల్చితే మీ కుల అహంకారాన్ని ప్రశ్నిస్తాం. బీసీల ఓట్లు కావాలా? కానీ వారి జీవితాలను నాశనం చేస్తారా?" అంటూ మండిపడ్డారు. అక్రమంగా భూదాన్ భూములను పట్టాలు చేసి అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితుల ఇళ్లు కూల్చిన అధికారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు పాల్పడిన వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలని కూడా కోరారు.ముఖ్యమంత్రి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ప్రతి బాధిత కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించాలని, అదే స్థలంలో తిరిగి ఇళ్లు నిర్మించి నాలుగు రోజుల్లో పట్టాలు ఇవ్వాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరఫున డిమాండ్ చేశారు.ఈ ఘటనలో ఒక ఎస్ఐ బాధితుల పరిస్థితి చూసి కంటతడి పెట్టిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోందని పేర్కొంటూ, "పోలీసులే కరిగిపోయారు, మరి ముఖ్యమంత్రి గారూ మీ హృదయం ఎందుకు కరగదు?" అని ప్రశ్నించారు.బీసీలపై వివక్ష కొనసాగితే తెలంగాణ రాజ్యాధికార పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తూ, "రేపు అసెంబ్లీలో ఇదే అంశంపై గళమెత్తుతాను. ఎవరు అడ్డుకుంటారో చూస్తాను" అంటూ సవాల్ విసిరారు. బాధితులకు పూర్తిస్థాయి పునరావాసం కల్పించే వరకు పార్టీ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు.ఎమ్మెల్సీగా కలెక్టర్‌కు ఇప్పటికే లేఖ రాసినట్లు తెలిపారు. త్వరలో కలెక్టర్‌ను కలిసి అదే లేఖ అందజేస్తానని చెప్పారు. కూల్చివేసిన ఇళ్ల ప్రదేశాలను స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలిస్తానని, బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని తీన్మార్ మల్లన్న వెల్లడించారు.ప్రజల హక్కుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతర పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి గరుడ సేవ..





**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు. పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి:** పుంగనూరు పట్టణంలో కోనేటి వద్ద వెలిసి ఉన్న టిటిడి పరిధిలోని శ్రీ కళ్యాణ వెంకటరమణ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి తెలిపారు.శనివారం రాత్రి స్వామివారి గరుడ సేవ కన్నుల పండుగ గా సాగింది. మంగళ వాయిద్యాలు,బళ్లారి డ్రమ్స్, దేవరెద్దులు, చెక్కభజనలు కోలాటాలు, బాణ సంచాలు పేల్చుతూ స్వామి వారిని పురవీధులలో ఊరేగించారు.అడుగడుగునా భక్తులు స్వామి వారికి కర్పూర హారతులు సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. గరుడ సేవలో పట్టణ మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు గోవింద నామాల పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస ఆచార్యులు, శ్రీకాంత్ ఆచార్యులు, పార్థసారథి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను కమ్యూనిస్టులే తిప్పికొట్టాలి











**- సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు**

**- మోడీ పాలనలో దేశానికి ప్రమాదం**

**- కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోంది**

**- దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తోనూ ప్రమాదం**

**- 24న 'ఉపాధి' చట్టం రద్దుకు వ్యతిరేకంగా ర్యాలీ**

**- ఖమ్మం బోసుబొమ్మ సెంటర్లో యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ... బహిరంగ సభ**

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మోడీ పాలనలో దేశానికి ప్రమాదం ఏర్పడిందని, ప్రజా వ్యతిరేక విధానాలను కమ్యూనిస్టులే తిప్పికొట్టాలని సీపీఐ (ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం ప్రమాదంలో పడ్డాయన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నుంచి ప్రమాదం ఏర్పడింది అని తెలిపారు. మహిళలు, దళితులు, మైనార్టీల పరిస్థితి ప్రమాదకర స్థితికి చేరిందన్నారు. దేశం ఇన్ని ప్రమాదాల మధ్య నలుగుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టులు ప్రజల మధ్యన పనిచేస్తూ... ప్రజలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పని చేసే వారే నిజమైన కమ్యూనిస్టులని పేర్కొన్నారు. అటువంటి వారిలో ఒకరు యర్రా శ్రీకాంత్ అని చెప్పారు. శ్రీకాంత్ స్ఫూర్తితో ప్రజాతంత్ర ఉద్యమాలను నిర్మించాలన్నారు. ఖమ్మం నియోజకవర్గ కార్యదర్శి వై.విక్రమ్ అధ్యక్షతన స్థానిక బోసుబొమ్మ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన యర్రా శ్రీకాంత్ విగ్రహావిష్కరణ బహిరంగ సభకు రాఘవులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం దివాళా తీయిస్తోందని అన్నారు. రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి... దిగుమతి సుంకం లేకుండా అమెరికా నుంచి వివిధ పంట ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని తెలిపారు. ఇటువంటి చర్యలను వ్యతిరేకించకపోతే భవిష్యత్తులో రీచార్జ్ చేయకపోతే కరెంటు కట్ అవుతుందని హెచ్చరించారు. **ప్రజా జీవనంలో అన్ని పార్శ్వాలను కమ్యూనిస్టులు స్పృశించాలి** కమ్యూనిస్టులపై నమ్మకం కుదరాలంటే ప్రజా జీవనంలోని అన్ని పార్శ్వాలను స్పృశించాలని రాఘవులు సూచించారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ ప్రజల మనస్సులో చిరస్థాయిగా... మనకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. బూర్జువా పార్టీలు రకరకాల రూపాల్లో ప్రజలను ఆకర్షిస్తాయని, కులమత భావాలను రెచ్చగొట్టడమే కాకుండా... అవసరమైతే మోడీ లాగా దౌర్జన్యాలకు దిగైనా ప్రజలను తమ మార్గంలోకి తెచ్చుకుంటాయని చెప్పారు. కమ్యూనిస్టులు ప్రజల్లో ఉండి ఇటువంటి వాటిని తిప్పి కొట్టాలని, ప్రజా మార్గం పట్టాలని పిలుపునిచ్చారు. అలా పని చేశారు కాబట్టే శ్రీకాంత్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. **దేశానికి ట్రంప్ ప్రమాదం** దేశానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ప్రమాదం పొంచి ఉందని రాఘవులు హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి దిగుమతి సుంకం లేకుండా పంట ఉత్పత్తులను దేశంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కోడి కాళ్లు, సోయాబీన్, మొక్కజొన్నలు, పాల ఉత్పత్తులు, మిర్చి, పసుపు తదితర అమెరికా పంట ఉత్పత్తులను దేశం దిగుమతి చేసుకోవడం ద్వారా పౌల్ట్రీ, డెయిరీ రంగాలు దివాళా తీస్తాయన్నారు. 38 శాతం గా ఉన్న పాడి రైతులతో పాటు కౌలు రైతులు తీవ్రంగా దెబ్బతింటారని హెచ్చరించారు. **24న 'ఉపాధి' చట్టం రద్దుకు వ్యతిరేకంగా ర్యాలీ** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దును వ్యతిరేకిస్తూ మార్చి 24న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ బహిరంగ సభ, ర్యాలీ నిర్వహించనున్నట్లు రాఘవులు తెలిపారు. దేశంలో వైషమ్యాలు సృష్టించే కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అలాంటి పోరాటాలను నిర్మించారు కాబట్టే శ్రీకాంత్ చిరస్మరణీయునిగా నిలిచారని అన్నారు. **సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే పేదలకు ఇండ్ల పట్టాలు** సీపీఐ (ఎం) పోరాట ఫలితంగానే ఖమ్మంలోని 6,670 మంది పేదలకు ఇండ్ల పట్టాలు వచ్చాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోరాటంలో శ్రీకాంత్ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. త్రీ టౌన్ పరిరక్షణ కమిటీకి నేతృత్వం వహించారని, ప్రజా ఉద్యమాల కోసం నిరంతరం తపించారని అన్నారు. భూదాన్ భూముల్లో పదేండ్లుగా పేదలు ఉంటుంటే ఏమి చేశారని? ఇప్పుడు ఇండ్లను కూల్చడం ఏంటి అని ప్రశ్నించారు. శ్రీకాంత్ వారికున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీని కంటికి రెప్పలా కాపాడుకున్న నేత అని కొనియాడారు. బోసు బొమ్మ సెంటర్ భవిష్యత్తులో శ్రీకాంత్ సెంటర్ గానూ మారాలని ఆకాంక్షించారు. **'యర్రా' కవాత్...** శ్రీకాంత్ విగ్రహావిష్కరణ సందర్భంగా ఖమ్మం గాంధీచౌక్ నుంచి బోసు బొమ్మ సెంటర్ వరకు రెడ్ షర్ట్స్, శారీస్ ధరించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మనవళు ప్రదర్శించిన కర్ర సాము ఆకట్టుకుంది. సెంటర్ లో ఏర్పాటుచేసిన శ్రీకాంత్ విగ్రహాన్ని బీవీ రాఘవులు ఆవిష్కరించారు. శ్రీకాంత్ ను అంతిమ గడియల నుంచి కాపాడేందుకు యత్నించిన వారిలో ఒకరైన మధురై ఎంపీ వెంకటేష్ ఈ వైగ్రహావిష్కరణకు రావాల్సి ఉందని, మార్చి నెలలో ఆరు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో తమిళనాడులోనూ ఎలక్షన్స్ జరుగుతున్న దృష్ట్యా ఆయన రాలేకపోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, మాదినేని రమేష్, సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, పి. సోమయ్య, ఎం.సుబ్బారావు, చింతలచెరువు కోటేశ్వరరావు, సత్తుపల్లి, మధిర డివిజన్ కార్యదర్శులు శీలం సత్యనారాయణ రెడ్డి, మడుపల్లి గోపాల్ రావు, కార్పొరేటర్లు యర్రా గోపి, యల్లంపల్లి వెంకట్రావు, శ్రీకాంత్ సతీమణి యర్రా సుకన్య తదితరులు పాల్గొన్నారు.

---

# కేంద్రమంత్రి బండి సంజయ్ గురించి మాట్లాడే అర్హత, స్థాయి చల్లా హరి శంకర్‌కు లేదు...



**- రెండు చోట్ల పోటీ చేసిన నిన్ను ప్రజలు ఛీ కొట్టిన బుద్ధి రాలే.**

**- జనం గుండెల్లో బిజెపి ఉంది.. బండి సంజయ్ ఉన్నారు.**

**- బండి సంజయ్ పై అవాకులు చేవాకులు పేలితే ఖబర్దార్.**

**- బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్...**

**కరీంనగర్,ఫిబ్రవరి28(డబ్ల్యూ న్యూస్):** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గురించి మాట్లాడే నైతిక అర్హత, స్థాయి బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు చల్లా హరి శంకర్ కు లేదని, ఆయన స్థాయిని మించి విమర్శలు చేసి అవాకులు చేవాకులు పేలితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు హరిశంకర్ ఖబర్దార్ అని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ ఘాటుగా హెచ్చరించారు. శనివారం రోజున కరీంనగర్లోని మైత్రి హోటల్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సోమిడి వేణు ప్రసాద్ పై వ్యాఖ్యలు చేశారు. మహాశక్తి అమ్మవార్ల ఆశీస్సులు దయ పుష్కలంగా ఉండి, ధర్మబద్ధంగా బండి సంజయ్ ఉండబట్టే రెండుసార్లు కరీంనగర్ ప్రజలు ఆయనను ఆశీర్వదించి ఎంపీగా గెలిపించారని తెలిపారు. జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లు కలిసి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన బండి సంజయ్ అన్నీ తానై బిజెపి కార్పొరేటర్ల విజయంలో ప్రధాన భూమిక పోషించారన్నారు. ముఖ్యంగా మహిళలు రాజకీయంగా ఎదగడానికి బండి సంజయ్ మంచి అవకాశం ఇచ్చారని, వాళ్లందర్నీ కార్పొరేటర్ లుగా గెలిపించడానికి సంజయ్ ఎంతో శ్రమించారని, నేడు 19 మంది మహిళా కార్పొరేటర్లను చేసిన ఘనత బండి సంజయ్ దేన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ పనితనం గురించి, ఆయన చేస్తున్న అభివృద్ధి గురించి కాంగ్రెస్, బి ఆర్ ఎస్ నాయకులకు అర్థమైతే లేదన్నారు. మెదడు ఉన్నోళ్లకు చెప్తే అర్థమవుతుంది కానీ మెదడు లేని వాళ్లకు ఎంత చెప్పినా అర్థం కాదని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. కరీంనగర్ పార్లమెంటులో బండి సంజయ్ చేసిన అభివృద్ధి పనులపై ఓ పుస్తకమే రిలీజ్ చేశారని, ఆ పుస్తకం చదివితే బండి సంజయ్ ఏం చేశారూ. కేంద్రం కరీంనగర్ కోసం ఏం చేసినదనేటోళ్లకు కొద్దిగా నైనా జ్ఞానం వస్తుందన్నారు.ముందుగా బండి సంజయ్ కుమార్ గురించి అనవసర వ్యాఖ్యలు చేస్తున్న టిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆ బుక్కును పూర్తిగా చదివి బండి సంజయ్ ఇన్నేళ్లలో ఏమేమి పనులు చేయించారో అనే విషయాన్ని తెలుసుకోవాలని, అవసరమైతే ఆయనకు బుక్కు పంపిస్తామన్నారు. అసలు చల్ల హరి శంకర్ ను జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రెండు చోట్ల ఘోరంగా ఓడగొట్టిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. బిఆర్ఎస్ నాయకులను ప్రజలు ఛి కొడుతున్న బుద్ధి రావడం లేదనీ, ఇంకా గాలి మాటలు మాట్లాడుతూ ప్రజల్లో మరింత చులకన అవుతున్నారన్నారు.కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం సంజయ్ చేస్తున్న కృషిని ప్రధాని మోదీ గుర్తించారనీ, క్యాబినెట్లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ కి అవకాశం ఇచ్చారని, దేశ నాయకులకు బండి సంజయ్ గురించి అర్థమైంది కానీ, కరీంనగర్లో ఉన్న నాయకులకు అర్థం కాకపోవడం దౌర్భాగ్యమన్నారు. కేంద్రం ఇచ్చిన స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ అభివృద్ధి చెందిందా...? అప్పటి బిఆర్ఎస్ కరీంనగర్ అభివృద్ధి కోసం నిధులు ఇచ్చిందా అనే విషయాన్ని టిఆర్ఎస్ నేతలకు దమ్ముంటే స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్మార్ట్ సిటీ కింద పనుల కోసం కేంద్రం తన వాటా డబ్బులు ఇస్తే అప్పటి కెసిఆర్ ప్రభుత్వం ప్రభుత్వం తన వాటా ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. కరీంనగర్ మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన నిధులు ఏమైనా కేటాయించిందా అనే విషయంపై టిఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి అబద్ధాలు చెబితే గెలవలేదని, ప్రజల మనసులో ఉంటే బీజేపీ పై, కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్, బండి సంజయ్ పై ఉన్న నమ్మకంతోనే బల్దియాలో విజయం సాధించామన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి విఆర్ఎస్ ఇచ్చారన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ చీఫ్, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏకైక కూతురు కల్వకుంట్ల కవిత నే బిఆర్ఎస్ పార్టీ నమ్మకద్రోహమైన పార్టీగా, అవినీతి పార్టీ అని గగ్గోలు పెడుతుంటే బిఆర్ఎస్ నేతలు ముందు వాటికి సమాధానం చెప్పకుండా, బిజెపిపై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గు ఉండాలన్నారు.కరీంనగర్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంకల్పంతో ఉన్నారని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో కరీంనగర్ నగరపాలక సంస్థకు మరింత అభివృద్ధి చేసే దిశలో ఉన్న కేంద్ర మంత్రి సంజయ్ పై ఇకపై బి ఆర్ ఎస్ నేతలు అనవసర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన ఘాటుగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్నం ప్రకాష్, తాటి ప్రభావతి, గాజె శివరామ్, మేకల వెంకటేశ్, భూపతి రవీందర్, బండ రమణ రెడ్డి, దేవసాని సరస్వతి, కర్రి అనిల్, కోలిపాక శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ తదితరులు పాల్గొనారు.

---

## మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా.... విద్యార్థులతో సైకిల్ ర్యాలీ..




**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 28 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోనిజడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినిలతో శనివారం ఉదయం సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని పుంగనూరు అర్బన్ సీఐ సుబ్బరాయుడు తెలిపారు. సైబర్ క్రైమ్ , ఫోక్సో చట్టాలు, మహిళల భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సీఐ ఆయన కోరారు. పాఠశాల హెచ్.ఎం రుద్రాణి, ఎస్.ఐ అన్సర్ బాషా, ఏఎస్ఐ అశ్వత్ నారాయణ, పోలీసుసిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో మేకల చోరీ... కేసు నమోదు చేసిన పోలీసులు



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పుంగనూరు మండలం చంద్ర మాకులపల్లి పంచాయతీకృష్ణాపురం గ్రామంలో రైతు దేవేంద్ర నాయుడుకు చెందిన నాలుగు మేకలను గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారని పుంగనూరు ఏఎస్ఐ అశ్వత్ నారాయణ తెలిపారు. ఘటనపై బాధితుడు పుంగనూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన అన్నారు. పల్లె ప్రాంతాలలో నివసించే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, వారి ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన కోరారు.

## టైలర్ షాపులకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయాలి: టైలర్స్ సంఘం అధ్యక్షులు శివానంద

**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** పుంగనూరు పట్టణంలోని గోకుల్ సర్కిల్ వద్ద అంతర్జాతీయ టైలర్స్ డే వేడుకలను శనివారం టైలర్స్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ సంఘం అధ్యక్షులు శివానంద మాట్లాడుతూ సీఎం చంద్రబాబు రాష్ట్రంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. టైలర్ షాపులు నిర్వహించే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా విద్యుత్తు పథకం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైలర్ల సంఘం సభ్యులు మధు మేఘ , సురేంద్ర , శ్రీనివాసులు, రమణ,తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ రూరల్ ACP విజయ్ కుమార్, ట్రైనీ IPS సోహం గారి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్షన్



**గంగాధర ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజు కరీంనగర్ రూరల్ ఏసీపీ శ్రీ విజయ్ కుమార్ మరియు ట్రైనీ ఐపీఎస్ అధికారి శ్రీ సోహం అధికారిక ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో భాగంగా గంగాధర పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను సమగ్రంగా పరిశీలించి పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, మాల్ఖానా నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. స్టేషన్‌లో అమలులో ఉన్న 5'S విధానం అమలు తీరును పరిశీలించి, విధానం మరింత సమర్థవంతంగా అమలుచేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో సీజ్ చేయబడిన వాహనాలను తనిఖీ చేసి, వాటి సంరక్షణ, రికార్డు నిర్వహణ మరియు కోర్టు కేసులకు సంబంధించిన విధానపరమైన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. 2023, 2024 మరియు 2025 సంవత్సరాలకు సంబంధించిన నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసులు, డిస్పోజల్ శాతం, దర్యాప్తు పురోగతి వంటి అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. పెండింగ్ కేసులను వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శక మరియు నాణ్యమైన సేవలు అందించేందుకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఇన్స్పెక్షన్ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ SI వంశీకృష్ణ, గన్నేరువరం SI నరేందర్ రెడ్డి మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయం

**- తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి. వెంకటేశ్వర్లు, వి. వీరాచారి**

**- తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను వెంటనే నిలిపివేయాలి**

**- ప్రభుత్వం గ్రామీణ వైద్యులను గుర్తించి భద్రత కల్పించాలి**

**- జీఓలు 428, 429 అమలు చేయాలి**

**- ఘనంగా 'తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం' సిల్వర్ జూబ్లీ**









**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించి వారి ప్రాణాలకు భద్రత కల్పిస్తున్న గ్రామీణ వైద్యుల సేవలు అభినందనీయని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. వెంకటేశ్వర్లు, వి. వీరాచారి లు అన్నారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరంలో సిల్వర్ జూబ్లీ మహాసభలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఖమ్మం నగరం ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగిన సిల్వర్ జూబ్లీ సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బి. వెంకటేశ్వర్లు, కార్యదర్శి వి. వీరాచారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న, ప్రముఖ న్యాయవాది సుగుణారావు, అరుణోదయ అధ్యక్షురాలు విమలక్క, కొత్తగూడెం అధ్యక్షుడు వెంకట్రావు, కార్యదర్శి నటరాజు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి రాజేందర్, నాయకులు రాజబాబు, రెడ్డి తదితరులు హాజరై సంఘానికి ఐక్యతాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ వైద్యుల పై జరుగుతున్న అక్రమ దాడులకు ఖండిస్తూ వారికి పూర్తిగా ఉచిత న్యాయ సహాయం అందిస్తానని సీనియర్ న్యాయవాది మేకల సుగుణారావు హామీ ఇచ్చారు. గ్రామీణ వైద్యులకు చట్టపరమైన గుర్తింపే ప్రధాన లక్ష్యమని అరుణోదయ అధ్యక్షురాలు విమలక్క, స్పర్శ అధ్యయనం అధ్యక్షులు కాకి భాస్కర్, సంగం రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న స్పష్టం చేశారు. ప్రతి సభ్యుడు ఒక సైనికుడిలా ఐకమత్యంతో పనిచేసి హక్కుల సాధనలో భాగస్వామి కావాలని వారు పిలుపునిచ్చారు. నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 428, 429లను యథావిధిగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు 75 శాతం ట్రైనింగ్ పూర్తయిందని, మిగిలిన 25 శాతం సభ్యులకు శిక్షణ పూర్తిచేసి చట్టబద్ధమైన వైద్యం చేయుటకు ప్రభుత్వ ధృవపత్రాలు అందించాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో ఐక్యమత్యంతో ఉద్యమ పోరాటాలు చేసి హక్కులు సాధించుకోవాలని అందుకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యుల వేలాది కుటుంబాల జీవనోపాధి ఈ వృత్తిపైనే ఆధారపడి ఉందని గుర్తు చేశారు. గ్రామీణ వైద్యుల సేవలను గుర్తించి ప్రభుత్వం వారి సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సిల్వర్ జూబ్లీ సభలో ఉపాధ్యక్షులు ఎం. శ్రీనివాసరావు, వీటి దాసు, గౌరవ సలహాదారులు ఎం. రఘు, టౌన్ అధ్యక్షుడు సోమశేఖర్, అర్బన్ మండల కార్యదర్శి అమృతరావు, కోశాధికారి లక్ష్మీనాచారిలు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై పోలీసుల దాడులు... కేసు నమోదు



**ఏపీ: అన్నమయ్య జిల్లా: పుంగనూరు: ఫిబ్రవరి 28 (పి సి డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాట రాయుళ్లపై కేసు నమోదు చేసినట్లు చౌడేపల్లి ఎస్సై చిన్నరెడ్డప్ప తెలిపారు. ఆయన కథనం మేరకు చౌడేపల్లి పరిధిలోని గోసల కురుపల్లిలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో వెంటనే తమ సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి, ఏడుగురు వ్యక్తులతో పాటు రూ 74650లు 5 సెల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనం ను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# న్యాయవాదులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది




**న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తాం: మంత్రి సీతక్క**



**హైదరాబాద్,ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్) :** న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకు అండగా తెలంగాణ నిలుస్తుందని, న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ముందుంటానని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ శాఖ ఆద్వర్యంలో రాష్ట్ర రాజధాని ఖైరతాబాద్ లోని ఇంజనీర్స్ ఇండియా భవనంలో ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే అధ్యక్షతన శనివారం మహిళా న్యాయవాదుల రాష్ట్ర సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అవనిలో సగమైన మహిళలు అవకాశాల్లో సగం సాధించలేకపోతున్నారని, 70 ఏండ్ల స్వాతంత్ర భారత దేశంలో మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉందని ఫాతిమా ను జడ్జిగా నియమించిన సందర్భంలో కూడా విమర్శలు చేశారని అన్నారు. ఉన్నత విద్యార్హత, ఉత్తీర్ణతలు ఎన్ని ఉన్నా కులం, మతం, జెండర్ పేరుతో అవకాశాలకు దూరమవుతున్నారని అన్నారు. ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ న్యాయవ్యవస్థలో మహిళలు రాణిస్తున్నప్పటికీ చట్టపరమైన అవకాశాలు లేకపోవడంతో పాటు పురుషాధిక్య సమాజంలో న్యాయవాదులు, న్యాయమూర్తుల అభివృద్ధి జరగడం లేదని అన్నారు. ప్రజా ఉద్యమాలతో జీవితం ప్రారంభించి న్యాయవాదిగా వృత్తిని ప్రారంభించిన నేను నేడు చట్టసభల్లోకి ప్రవేశించి ఒక గౌరవప్రదమైన మంత్రి పదవి లో కొనసాగుతున్నానని అన్నారు. కొంతమంది రాజ్యాంగ వ్యతిరేకశక్తులు న్యాయ వ్యవస్థను తగ్గించి మాట్లాడుతున్నారని, ఆ విధానం మంచిది కాదని రాజ్యాంగం వల్లనే నాలాంటి వాళ్ళు ఈ స్థాయికి ఎదిగారని అన్నారు. రాజ్యాంగం నాకేమిచ్చిందని అనే వారికి నా జీవితమే సమాధానమని అన్నారు. న్యాయ వ్యవస్థ తెలియని సమాజానికి న్యాయం అందేలాగా, రాజ్యాంగ ఫలాలు సామాన్యులకు అందేలాగా చూడాలనీ అన్నారు. న్యాయవాద రక్షణ చట్టం తదితర అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఇ తిరుమలదేవి మాట్లాడుతూ మహిళా న్యాయవాదులు న్యాయవాద వృత్తిలో రాణించాలంటే కుటుంబంతో పాటు సమాజం సహకారం అందించాలని, వచ్చిన అవకాశాలను కూడా ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. అన్ని శక్తులకన్నా స్త్రీ శక్తి గొప్పదని ఆ స్త్రీ సాధికారత కోసం ఇంకా మాట్లాడుకోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వినియోగదారుల రాష్ట్ర కమీషన్ చైర్ పర్సన్ జస్టిస్ జి రాధారాణి మాట్లాడుతూ మహిళా సమాజం న్యాయవాద విద్యలో ప్రావీణ్యం సాధిస్తూ, వృత్తిలో మెలుకువలు అభివృద్ధి చేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారత న్యాయ వ్యవస్థలో పితృస్వామ్య సమాజ ఆధిపత్యం కొనసాగుతుండటంతో చాలా అవకాశాలు కోల్పోతున్నారని ఐక్యతతో అవకాశాలు అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ న్యాయాన్ని కాపాడే న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, న్యాయవాదుల రక్షణ కోసం 1990 లోనే అంతర్జాతీయ స్థాయిలో జరిగిన కన్వెన్షన్ లో భారతదేశం కూడా పాల్గొన్నదని 35 ఏండ్ల తర్వాత కూడా భారత్ లో న్యాయవధ రక్షణ చట్టం తీసుకురాకోవడం దుర్మార్గమని అన్నారు. రాజస్థాన్, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లో న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణతో పాటు దేశంలో న్యాయవాద రక్షణ చట్టం కోసం ఐ ఎల్ పి ఎ దేశ వ్యాప్త ఉద్యమం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇండియన్ డిఫెన్స్ అకౌంట్స్ సర్వీస్ రిటైర్డ్ అధికారి పి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఉన్నత న్యాయ స్థానాల్లో మహిళలతో పాటు బహుజన న్యాయవాదులకు, న్యాయమూర్తులకు తీరని అన్యాయం జరుగుతుందని, ఈ వివక్షను ఎదుర్కోవడానికి మహిళా న్యాయవాదులు, బహుజన న్యాయవాదులు ఐక్యతతో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షురాలు సుజాత చౌదంటే మాట్లాడుతూ తెలంగాణ మహిళా న్యాయవాదుల చైతన్యం గొప్పగా ఉందని, తరతరాల మహిళా వివక్షకు కారణమైన మనుధర్మ శాస్త్రం స్థానంలో అంబేద్కర్ అద్భుతమైన భారత రాజ్యాంగం అందించినప్పటికీ దాన్ని అమలుపరిచే భారత పాలకుల వల్ల మహిళలు అణచివేతకు గురవుతున్నారని, ఆ క్రమంలోనే మహిళా న్యాయవాదుల హక్కులు హరించివేయబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జె శాంసన్, గౌరవ అధ్యక్షులు పొన్నం దేవరాజ్ గౌడ్, ఉపాధ్యక్షులు టి లక్ష్మీదేవి, తీగల జీవన్ గౌడ్, పూస మల్లేష్, కృష్ణారెడ్డి, పొడిచేసి శ్రీనివాస్, తౌడబోయిన రేణుక, హుస్న ఖాన్, ఎం సుమలత, ఆంధ్ర ప్రదేశ్ ఐ ఎల్ పి ఎ నాయకులు నూకతోటి రవి కుమార్, తెలంగాణ రాష్ట్ర ఐ ఎల్ పి ఎ నాయకులు చిల్ల రాజేంద్రప్రసాద్, గాంగేయుడు, డాక్టర్ తిప్పన్న డాంగే, కె సురేష్, భుజంగరావు, లతా ఆదోని, టి. హేమలత, జన్ను పద్మ, కెరీత్ కుమారి, గీతావనజాక్షి, మనీశ్వరి, జ్యోతి గరిగ, సామ హేమలత, ఎస్తేరు, స్వర్ణలత, సమత, పరశురాజ్, వి తిరుపతి, గుగులోతు బద్రు తదితరులు పాల్గొన్నారు

# నడిరోడ్డుపై పశువులు అధికారుల నిర్లక్ష్యం, ప్రయాణికులకు నరకయాతన



**పరకాల, ఫిబ్రవరి 28 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణ ముఖ్య ప్రధాన రహదారులపై పశువులు స్వేచ్ఛగా సంచరిస్తూ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రద్దీ సమయాల్లో నడిరోడ్డుపైనే గుంపులుగా నిలబడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. పలుమార్లు ప్రమాదాలు తృటిలో తప్పించుకున్న ఘటనలు చోటుచేసుకున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకించి రాత్రి వేళల్లో పశువులు రోడ్డుపై పడుకోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. మున్సిపల్, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకుని పశువులను ప్రత్యేక శిబిరాలకు తరలించాలని, యజమానులపై కఠిన చర్యలు చేపట్టాలని వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై సంచరిస్తున్న పశువుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.